RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 305 | శుక్రవారం 06 - 06 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి

వేసవి సెలవులు కావడంతో

చెరువులో ఈతకెళ్లిన విద్యార్థులు

ఇద్దరు అక్కడికక్కడే మృతి ఆస్పత్రికి

తరలిస్తుండగా మరొకరు



అమరావతి: ఇటీవలే అంబేడ్కర్ కోనసీమ జిల్లా కమినిలంక వద్ద 8 మంది యువకులు గోదావరిలో మునిగి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన మనందరికీ తెలుసు అది మరవకముందే పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం అయోధ్యలంక పరిధిలోని రావిలంక వద్ద మంగళవారం స్నానం కోసమని ముగ్గురు బాలురు మిగతా..2లో

## హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ సంచలన నిర్ణయం

అంతర్జాతీయ విద్యార్థుల రాకపోకల విషయంలో ఒక కీలక మార్పుగా పరిగణిస్తున్నారు.

ట్రంప్ ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రయత్నాలకు కొనసాగింపుగా ఈ తాజా ఉత్తర్వు



ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు విదేశీ విద్యార్థులు అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తూ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై ఆయన సంతకం చేశారు. ఈ చర్య ట్రంప్ ప్రభుత్వానికి, హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి మిగతా..2లో

## పహల్గామ్ దాడి బాధితులకు ఇంకా న్యాయం జరగలేదు: జైరాం రమేశ్



- కశ్మీర్‌కు వెళ్లనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్నారని జైరామ్ రమేశ్ వ్యాఖ్య
- 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టిన కాంగ్రెస్ సీనియర్ నేత

## అంతరిక్షాన్ని అందుకునేలా అడుగులు

# ఏపీలో 2 స్పేస్ పార్కులు

### అంతరిక్ష రంగంపై ప్రభుత్వం అడుగులు

- రాష్ట్రంలో స్పేస్ పార్కుల ఏర్పాటుపై కేంద్ర మంత్రితో చర్చించిన సీఎం చంద్రబాబు
- శ్రీహరికోట సమీపంలో, లేపాక్షి వద్ద ఏర్పాటుకు యోచన
- రాష్ట్రంలో మరో 2 చోట్ల అంతరిక్ష పార్కుల ఏర్పాటు దిశగా ప్రణాళికలు
- లేపాక్షి వద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అంతరిక్ష పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారు.



అమరావతి : అంతరిక్షం అవకాశాల గని. వాటిని అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఈ రంగంలో శ్రీహరి కోట ఓ వెలుగు వెలుగుతుంటే దాన్ని విశ్వవ్యాప్తం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. రాష్ట్రంలో మరో 2 చోట్ల అంతరిక్ష పార్కుల ఏర్పాటు దిశగా - మిగతా..2లో

## జగన్ ప్రభుత్వంలో డీసీసీబీల్లో భారీగా అవినీతి



- డీసీసీబీల్లో అక్రమాలకు చెక్ పెట్టేలా సంఘాలను కంప్యూటరీకరణ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.
- జూన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ లావాదేవీలపై విచారణ చేయాలని ఆదేశించామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## మసూల బీచ్ ఫెస్ట్.. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్దది



- టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటించారు.
- గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మార్చేందుకు మసూల బీచ్ ఫెస్ట్ ద్వారా అడుగులు వేశామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది

- అమరావతి పరిధి అనంతవరంలోని ఏడీసీఎల్ పార్కులో వన మహోత్సవం
- మొక్కలు నాటిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నారాయణ



అమరావతి : చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిదని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. అమరావతి పరిధి అనంతవరం ఏడీసీఎల్ పార్కులో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణతో కలిసి సీఎం మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మొక్కలు నాటిన తరువాత పర్యావరణ పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్?కి తీసుకుంటున్న చర్యలను కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య సీఎంకు వివరించారు. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని చంద్రబాబు - మిగతా..2లో

## కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

### ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం పచ్చదనం సాధించాలన్న ముఖ్యమంత్రి లక్ష్యం


వివరాలు 2లో..

- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- అమరావతిలోని అనంతవరంలో కార్యక్రమం
- సీఎం చంద్రబాబుతో పాటు హాజరైన పవన్ కల్యాణ్

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు అమరావతి ప్రాంతంలోని అనంతవరంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. - మిగతా..2లో

## త్వరలోనే బాలికా రక్షక టీం..



- మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని మంత్రి సీతక్క చెప్పారు.
- వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతిపై చర్చ

- ఇందిరమ్మ ఇళ్లు భూ భారతిపై కేబినెట్‌లో ప్రధానంగా చర్చిస్తున్నారు.
- పెండింగ్ డీఏ విడుదల అంశంలో కూడా క్లారిటీ వచ్చే అవకాశం ఇచ్చే అవకాశాలు

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కేబినెట సమావేశం కొనసాగుతోంది. రాజీవ్ యువ వికాసం, వానాకాలం పంటలు, ఇందిరమ్మ ఇళ్లు భూ భారతిపై కేబినెట్‌లో ప్రధానంగా చర్చిస్తున్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణపై కూడా చర్చ చేస్తున్నట్లు సమాచారం. ఉద్యోగుల సమస్యలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు - మిగతా..2లో



## అమ్మ పేరుతో మొక్క నాటండి..



- మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 06 - 06 - 2025

## హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ సంచలన నిర్ణయం

మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. అంతేకాకుండా ఇప్పటికే హార్వర్డ్‌తో సంబంధం ఉన్న అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసే ప్రక్రియను ప్రారంభించే అధికారాన్ని ఈ ఉత్తర్వు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోకు కట్టబెట్టింది. ఇది అమెరికా ఉన్నత విద్యా విధానంలో, అంతర్జాతీయ విద్యార్థుల రాకపోకల విషయంలో ఒక కీలక మార్పుగా పరిగణిస్తున్నారు.క్యాంపస్‌లో యూదు వ్యతిరేకత (యాంటీసెమిటిజం), పౌర హక్కుల ఉల్లంఘనల ఆరోపణల నేపథ్యంలో, విదేశీ విద్యార్థులను చేర్చుకునే హార్వర్డ్ హక్కును రద్దు చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ప్రయత్నాలను ఒక ఫెడరల్ న్యాయమూర్తి కొద్ది వారాల క్రితమే ఇంజంక్షన్ ద్వారా నిరోధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త ఉత్తర్వు వెలువడింది.ఈ కార్యనిర్వాహక ఉత్తర్వుకు మద్దతుగా వైట్ హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. క్యాంపస్‌లో నెలకొన్న యూదు వ్యతిరేకత, విశ్వవిద్యాలయం వైవిధ్యం, సమానత్వం, చేరిక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, పెరుగుతున్న క్యాంపస్ క్రైమ్ రేట్లు, ఫెడరల్ రికార్డుల అభ్యర్థనలకు హార్వర్డ్ అనుగుణంగా వ్యవహరించకపోవడం వంటి కారణాలను అందులో పేర్కొన్నారు. ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలోని 12 దేశాల నుంచి ప్రవేశాన్ని నిషేధించడానికి, అలాగే మరో ఏడు దేశాల నుంచి ప్రవేశాన్ని పరిమితం చేయడానికి ట్రంప్ ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రయత్నాలకు కొనసాగింపుగా ఈ తాజా ఉత్తర్వు కనిపిస్తోంది.ఈ నిషేధంపై హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. విద్యా నైపుణ్యం మరియు ప్రపంచ స్థాయి ప్రతిష్ట కోసం తన విభిన్న అంతర్జాతీయ విద్యార్థుల సమూహంపై ఎక్కువగా ఆధారపడే ఈ సంస్థ, గతంలో కూడా విదేశాల నుంచి విద్యార్థులను చేర్చుకునే తమ సామర్థ్యాన్ని దెబ్బతీసే ఫెడరల్ ప్రయత్నాలను సవాలు చేస్తూ న్యాయపోరాటం చేసింది.ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర వివాదాన్ని రేకెత్తించింది. ఈ ఉత్తర్వు విద్యా స్వేచ్ఛకు ప్రమాదకరమైన సంకేతమని, ఉన్నత విద్య మరియు పరిశోధనలలో ప్రపంచ నాయకుడిగా అమెరికాకున్న ఖ్యాతిని ఇది దెబ్బతీస్తుందని విమర్శకులు వాదిస్తున్నారు. ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్నందున... హార్వర్డ్‌లో, ఇతర అమెరికా విశ్వవిద్యాలయాలలో అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై దీర్ఘకాలిక ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి నెలకొంది.

## చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి

గోదావరి నదిలో దిగి గల్లంతయ్యారు. వీటి నుంచి పూర్తిగా కోలుకోకముందే చిత్తూరు జిల్లాలో మరో ఘటన జరిగింది. వి.కోట మండలం మోట్లపల్లిలో విషాదం చోటు చేసుకుంది. చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. వేసవి సెలవులు కావడంతో ఎనిమిదో తరగతి చదువుతున్న వారంతా ఈతకు వెళ్లారు. నీట మునిగిన వారిని కాపాడేందుకు ఒడ్డున ఉన్న మరికొందరు విద్యార్థులు యత్నించారు. అప్పటికే ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రికి తరలిస్తుండగా మరో విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. మృతులను మోట్లపల్లి గ్రామానికి చెందిన కుషాల్, నిఖిల్, జగన్‌గా గుర్తించారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన వారు ఇద్దరు ఉన్నారు. ముగ్గురు యువకుల మృతి పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో చెరువులో ఈతకు వెళ్లిన విద్యార్థుల మృతి ఎంతో దురదృష్టకరమన్నారు. ఈ విషయం ఆయన్ని ఎంతగానో కలచివేసిందని చెప్పారు. స్థానిక అధికారులతో మంత్రి ఫోన్ ద్వారా మాట్లాడి ఘటనపై వివరాలు ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

## కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

వచ్చే ఏడాది ఇదే రోజు నాటికి రాష్ట్రంలో కనీసం కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన ప్రకటించారు. అడవుల్లో కార్చిచ్చులను నివారించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణవేత్త కుమెర అంకారావు సేవలను పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "14 ఏళ్ల వయసులో ప్లాస్టిక్ వ్యర్థాలు తిని ఒక పక్షి చనిపోవడం చూసి చలించిపోయి, మూడు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణకు అంకితమైన కుమెర అంకారావు గారి నిబద్ధత ప్రశంసనీయం. ఆయనకున్నంత అర్హత బహుశా నాకు లేదేమో అనిపిస్తుంది" అంటూ పవన్ వినమ్రంగా వ్యాఖ్యానించారు. నల్లమల అడవుల పరిరక్షణ కోసం అంకారావు చేస్తున్న కృషి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. అటువంటి వ్యక్తిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, అధికారులకు పవన్ ధన్యవాదాలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు స్ఫూర్తి అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. "చెట్టు-నీరు" వంటి కార్యక్రమాల ద్వారా చంద్రబాబు పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేశారని, ఆయన మార్గదర్శకత్వంలో పర్యావరణ మంత్రిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు. "ప్రస్తుతం అటవీ, పర్యావరణ శాఖల బాధ్యతలు నా వద్ద ఉన్నాయి. వచ్చే ఏడాది ఇదే సమయానికి కోటి మొక్కలు నాటడమే కాకుండా, అడవుల్లో కార్చిచ్చులను అరికట్టి, గొర్రెలు, మేకల కాపరులకు అవగాహన కల్పించి, అడవుల నరికివేతను తగ్గించి, అప్పుడు మరింత అనుభవంతో మీ ముందుకొచ్చి మాట్లాడతాను" అని పవన్ కళ్యాణ్ అన్నారు. చెట్లు మన జీవితంలో ఎంత కీలకమో వివరిస్తూ, "ఒకప్పుడు ఇళ్లకు దారి చెప్పాలంటే మర్రిచెట్టునో, గోరింటాకు చెట్టునో ఆనవాలుగా చెప్పేవాళ్ళం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. చెట్లు లేని జీవితాన్ని ఊహించుకోలేం. అవి కేవలం పక్షులకే కాదు, ప్రతి ఒక్కరికీ ఆధారం" అని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం పచ్చదనం సాధించాలన్న ముఖ్యమంత్రి లక్ష్యాన్ని చేరుకోవడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి గారు మా అందరికీ రాష్ట్రంలో 33 శాతం కాకుండా, 50 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలని లక్ష్యం నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను పర్యావరణ పరిరక్షణలో, అటవీ సంరక్షణలో, నగర వనాల్లో తలమానికంగా నిలపడానికి మనమందరం కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చే సూచనలు, సలహాలు స్వీకరించి, వచ్చే ఏడాదికి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుని ఆయన మెప్పు పొందేలా పనిచేస్తామని పవన్ కళ్యాణ్ తన ప్రసంగాన్ని ముగించారు.

### అమ్మ పేరుతో మొక్క నాటండి..

## కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక పిలుపు

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా భారతీయ పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు(గురువారం) న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లోని తన అధికారిక నివాసంలో బండి సంజయ్ మొక్కలు నాటారు. తన కార్యాలయ సిబ్బందితో కూడా మొక్కలు నాటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు బండి సంజయ్ కుమార్. వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ కుమార్ అన్నారు. అలాగే జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగితోపాటు ప్రతీ భారతీయ పౌరుడు 'ఏక్ పేడ్ మాకే నామ్' నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, తల్లుల అనురాగానికి, పోషణకు గుర్తుగా మొక్కలు నాటడం ఒక అర్థవంతమైన నివాళి అవుతుందని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

### పహల్గామ్ దాడి బాధితులకు

## ఇంకా న్యాయం జరగలేదు: జైరాం రమేశ్

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఇంతవరకు న్యాయం జరగలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో పోస్ట్ ద్వారా బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జాతీయ భద్రత విషయంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. పహల్గామ్ ఉగ్రదాడి దోషులను ఇంకా పట్టుకోలేదని విమర్శించారు. ఆ ఉగ్రవాదులను పట్టుకుని శిక్షించినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చి బ్రిడ్జి చినాబ్ వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేసేందుకు శుక్రవారం కశ్మీర్‌కు వెళ్లనున్న నేపథ్యంలో జైరామ్ రమేశ్ 'ఎక్స్' వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిలో పాల్గొన్న ఉగ్రమూక 2023 డిసెంబర్‌లో పూంచ్‌లో, 2024 అక్టోబర్‌లో గుల్‌మార్గ్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడుల్లోనూ పాల్గొన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. పహల్గామ్‌లో అమాయకుల ప్రాణాలు బలి తీసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## మసూల బీచ్ ఫెస్ట్.. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్దది

మచిలీపట్నం: ఏపీలో బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మసూల బీచ్ ఫెస్టివల్ ద్వారా తొలి అడుగు వేశామని తెలిపారు. మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో ఇంత పెద్ద బీచ్ ఫెస్ట్ నిర్వహించడం గర్వంగా ఉందని తెలిపారు. దక్షిణ భారత దేశంలోనే మసూల బీచ్ ఫెస్ట్ అతి పెద్దదని అన్నారు. ఇవాళ(గురువారం) మసూల బీచ్ ఫెస్టివల్‌ని మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు.టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటించారు. 2018లో మసూల బీచ్ ఫెస్టివల్ అత్యంత ఘనంగా నిర్వహించామని.. కానీ గత వైసీపీ పాలకులు నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీచ్‌లోకి రావడానికి కూడా లేకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మార్చేందుకు ఈ ఫెస్ట్ ద్వారా అడుగులు వేశామని చెప్పారు. అమరావతిలోని అసెంబ్లీ నమూనాను ఫెస్టివల్‌కి వచ్చేవారికి కనువిందు చేసేలా ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి కొల్లు రవీంద్ర. పింగళి వెంకయ్యని స్మరించుకుంటూ.. అతి పెద్ద జాతీయ జెండా ఏర్పాటు చేసుకున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే పండుగలో అడ్వెంచర్ స్పోర్ట్స్, పారా గ్లైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్‌తో సహా చాలా ఏర్పాట్లు చేశామని అన్నారు. దేశంలోని అన్ని రుచులు ఒకే చోట అందించబోతున్నామని చెప్పుకొచ్చారు. స్వదేశీ దర్శన్ కింద నిధులు తీసుకొచ్చి టూరిజం అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలని కోరారు. హోటల్స్, రిసార్ట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బందరు పోర్టుని పూర్తి చేసి బందరు భవిష్యత్తుని మారుద్దామని పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు విచ్చేసిన వారికి మన ఆతిథ్యం ఎలా ఉంటుందో చూపిద్దామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు కాగా, మంగినిపూడి బీచ్‌లో ఇవాళ్టి(గురువారం) నుంచి నాలుగురోలపాటు.

# అంతరిక్షాన్ని అందుకునేలా అడుగులు - ఏపీలో 2 స్పేస్ పార్కులు

మొదటి పేజి తరువాయి



ఇప్పటికే దీనిపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి జితేందర్ సింగ్‌తో చర్చించారు. భాగస్వామ్యంతో పరిశ్రమలు ఏర్పాటు: ప్రస్తుతం అంతరిక్ష కేంద్రం ఉన్న శ్రీహరికోట సమీపంలోనే ఒక పార్కు, అనంతపురం జిల్లాలోని లేపాక్షిలో మరోక పార్కు ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకునే ఇస్రో మాజీ అధిపతి డాక్టర్ సోమనాథ్‌ను ప్రభుత్వ సలహాదారుగా నియమించారు. ఆయన ఆధ్వర్యంలోనే అంతరిక్ష రంగంపై ప్రభుత్వం అడుగులు వేస్తుంది. శ్రీహరికోట దగ్గర్లో వాహక నౌకలతోపాటు కీలకమైన ప్రొపెలెంట్ లాజిస్టిక్ తయారీ చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. లేపాక్షి వద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అంతరిక్ష పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారు. జాప్యం లేని ప్రయోగాల కోసం: తిరుపతి జిల్లాలోని శ్రీహరికోటలో రాకెట్ కేంద్రం ఉన్నప్పటికీ దానికి కావాల్సిన సామగ్రి తమిళనాడు, కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల నుంచి తీసుకొస్తున్నారు. అక్కడ నుంచి శ్రీహరికోటకు తీసుకొచ్చేందుకు ఎక్కువ సమయం పడుతోంది. ఇంకా దీనివల్ల ప్రయోగాలు ఆలస్యం అవుతున్నాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్?లోనే అంతరిక్ష పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ విషయం కేంద్ర మంత్రితో చర్చించగా ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నూతన పాలసీతో: తమిళనాడు, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలు తమ సొంత అంతరిక్ష పాలసీల రూపకల్పనలో ముందు వరుసలో ఉన్నాయి. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్(ఇన్‌స్పేస్) కూడా అక్కడ వాహకనౌకలు, ఉపగ్రహాలు, పరికరాల తయారీపై దృష్టి పెట్టాయి. గుజరాత్ ఉపగ్రహాలు, పేలోడ్‌లపై, తమిళనాడు వాహకనౌకలపై దృష్టి పెట్టాయి. కర్ణాటక ఇప్పటికే ఇస్రోకు సంబంధించిన కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారింది. దేశంలోనే ఏకైక స్పేస్ పోర్టు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం రావాల్సినంత గుర్తింపు ఇంకా రాలేదు. అందుకే సీఎం చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నూతన పాలసీతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారు. శ్రీసిటీలో రాకెట్ పరిశ్రమలు: ఇప్పటికే శ్రీసిటీలో రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన వీఆర్‌వీ (స్వదేశీ ద్రవ హైడ్రోజన్ నిల్వ ట్యాంక్), డానియేల్ ఇండియా (మొబైల్ లాంచ్ పెడెస్టల్స్ బిల్డర్లు), రోటోలోక్ (ఘన ఇంధన ఇంజిన్ల కోసం వాల్వులు), టీహెచ్‌కే ఇండియా (చంద్రయాన్-3లో వినియోగించిన లీనియర్ మోషన్ గైడ్‌లు), నోవా ఎయిర్ (ద్రవ ఆక్సిజన్ సరఫరా), వాల్ మెట్ ఇంజినీరింగ్(ఏరోస్పేస్ గ్రేడ్ మిశ్రమ లోహాల ప్రాసెసర్లు), సిద్ధార్థ లాజిస్టిక్స్(సున్నితమైన ఇస్రో పేలోడ్ లాజిస్టిక్‌లు) సంబంధించిన పరిశ్రమలు ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో ఆంధ్రా షుగర్స్ ప్రొపెలెంట్ యూనిట్ ఉంది. వీరు ఇస్రోకు ఎప్పటి నుంచో రాకెట్ ఇంధనం (ఎంఎంహెచ్, యూడీఎంహెచ్)ను సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే.

# జగన్ ప్రభుత్వంలో డీసీసీబీల్లో భారీగా అవినీతి

మొదటి పేజి తరువాయి



గుంటూరు జిల్లా: గత జగన్ ప్రభుత్వంలోని ఐదేళ్లు డీసీసీబీలని అవినీతిలో కురుకుపోయేలా చేశారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. గుంటూరు, విజయవాడ డీసీసీబీల్లో భారీగా అవినీతికి పాల్పడ్డారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వంలో డీసీసీబీల్లో అవినీతిపై హౌస్ కమిటీ నియమించి విచారణ చేయిస్తున్నామని చెప్పారు. నకిలీ పాస్ పుస్తకాలతో అక్రమంగా కోట్ల రుణాలు తీసుకున్నారని మండిపడ్డారు. వారందరిపై విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఇవాళ(గురువారం) గుంటూరు జిల్లా సహకార బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జిగా మక్కెన మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రైతులకు మేలు చేయాలని సహకార వ్యవస్థ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు సహకార వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై చర్చించారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలోని ఐదేళ్లు ఎన్నిక లేదు.. ఆడిట్ లేకపోవడంతో పెద్దఎత్తులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. సహకార వ్యవస్థను గాడిలో పెట్టాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని తెలిపారు. బ్యాంక్ చైర్మన్‌ను నియమిస్తున్నామని.. త్వరలో సంఘాల సభ్యులను కూడా నియమిస్తామని ప్రకటించారు. గత జగన్ ప్రభుత్వంలో సభ్యత్వ నమోదులోనూ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డీసీసీబీల్లో అక్రమాలకు చెక్ పెట్టేలా సంఘాలను కంప్యూటరీకరణ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఇప్పటికే 98 శాతం కంప్యూటరీకరణ పూర్తి చేశామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జూన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ లావాదేవీలపై విచారణ చేయాలని ఆదేశించామని చెప్పారు. రైతులకు ఖరీఫ్‌లో రుణాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. కౌలు రైతులకు నూరు శాతం రుణాలు ఇస్తామని మాటిచ్చారు. డీసీసీబీకి ఉన్న చెడ్డ పేరు తొలగిపోయేలా రైతులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నల్లబర్లి పొగాకుపై సీఎం చంద్రబాబు సమీక్షించారని అన్నారు. గత ఏడాది కంటే మూడు రెట్లు అధికంగా దిగుమతి వచ్చిందని చెప్పారు. రైతులు నల్లబర్లి పొగాకుని భవిష్యత్తులో వేయొద్దని కంపెనీలు కోరుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# త్వరలోనే బాలికా రక్షక టీం.. మంత్రి సీతక్క ప్రకటన

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్, జూన్ 5: మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మథన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మేధో మథన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మథన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు. 1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

### చెట్లు పెంచని వారికి

# గాలి పీల్చే హక్కు ఎక్కడిది

మొదటి పేజి తరువాయి



పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి, కాలుష్య నియంత్రణ మండలి శాఖలు సమన్వయంతో ప్రతీ 15 రోజులకోసారి రీసైక్లింగ్ విధానంపై తనకు నివేదించాలని స్పష్టం చేశారు. రీసైక్లింగ్?పై 3 ప్రాంతాల్లో ఎగ్జిబిషన్?లు పెట్టటంతో పాటు మొబైల్ వాహనం ద్వారా కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.

### చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది?: సీఎం చంద్రబాబు

పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ఆదేశించారు. నాలుగు సంవత్సరాలలో మన రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వానికి చెట్లు పెంచటం తెలియదు కానీ, నరకడం మాత్రం బాగా తెలుసని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్?లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని గుర్తు చేశారు. చెట్లు నరికితే కొన్ని దేశాల్లో జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే కొన్ని దేశాల్లో చట్టాలు ఉన్నాయని చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని, దీని పర్యవసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందని వెల్లడించారు. చెల్లెమ్మలకు విత్తనాలు: రాఖీలు కట్టే చెల్లెమ్మలకు ఇకపై వారి అన్న నక్షత్రం పేరుకు తగ్గట్టుగా విత్తనాలు ఇస్తామని, ఈ ఏడాదిలోనే ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. నక్షత్రం చూసుకుని అన్నకు రాఖీ కడితే చెట్ల పెంపకానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో రూఫ్ టాప్ గార్డెన్ లేదా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చేపలు, చికెన్, ఇళ్లలో నుంచి వచ్చే వేస్ట్?తో రీసైక్లింగ్?కు ఉపయోగిస్తామని తెలిపారు. నల్లమల అడవుల్లో విలువైన మూలికలు ఉన్నాయని, ఎర్రచందనంతో పాటు నల్లమల అడవులలో ఉన్న వనమూలికలనూ కాపాడుకోవాలని దిశానిర్దేశం చేశారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని, వచ్చే మూడేళ్లలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు వస్తున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి పూర్తిగా ప్లాస్టిక్ నిషేధిస్తామని స్పష్టం చేశారు. మొత్తం 175 నియోజకవర్గాల్లో నగర వనాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాజధాని అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మియావకీ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, జపాన్, అమెరికాలో మియావకీ విధానాలపై దృష్టి సారించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రమాణం: వచ్చే ఏడాది ఇదే రోజు నాటికి కోటి మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్? తెలిపారు. వచ్చే ఏడాది నాటికి పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా ఏదైనా సాధించి మాట్లాడతానని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్?, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్?లు ప్రమాణం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాఠశాల విద్యార్థిని ప్రమాణం చేయించింది. చెట్టులేని జీవితాన్ని ఊహించలేమని, ఒకప్పుడు ఇంటి చిరునామాకు చెట్లే ఆనవాళ్లుగా ఉండేవని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు కానీ, ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారని చెప్పారు. అడవిలో కార్చిచుల నివారణకు కృషి చేస్తానన్నారు. 50 శాతం పచ్చదనం లక్ష్యం కోసం చిత్తశుద్ధితో కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## కన్న కూతురిని అత్యాచారం చేసిన తండ్రి

# 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష



**నిర్మల్ / జూన్ 5 ( తెలంగాణ సేన న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** కన్న కూతురిని అత్యాచారం చేసిన కేసులో కసాయి తండ్రికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా విధించిన జిల్లా జడ్జి శ్రీమతి శ్రీవాణి.తేది 16.04.2021 రోజున సోన్ మండలంలోని గాంధీనగర్ గ్రామం తన ఇంట్లో పడుకొని ఉన్నటువంటి 06 సంవత్సరాల కూతురు ను , తన తల్లి ఇంట్లో లేని సమయంలో నిందితుడు కన్న కూతురిపై అత్యాచారం చేసినాడు. ఇట్టి కేసులో నేరుగా చూసిన సాక్షులు లేకపోవటం అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి డి.ఎస్. ఉపేందర్ రెడ్డి (ప్రస్తుతం జిల్లా అదనపు ఎస్పీ ) పోలీస్ సాంకేతిక పరమైన సాక్ష్యాలను చాకచక్యంగా కోర్టు లో ప్రవేశ పెట్టటం జరిగింది. కేసు యొక్క సాక్ష్యాలను పరిశీలించిన తరువాత ఈరోజు ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి కోర్ట్ నిర్మల్ జడ్జి శ్రీమతి శ్రీవాణి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన జైలు శిక్ష మరియు 5,000 రూపాయల జరిమానా విధించడం జరిగింది..ఈ సందర్భంగా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని, ప్రజలు ఇలాంటి నేరాలకు పాల్పడకూడదని ఎస్పీ తెలిపినారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు.భయపడకుండా కన్నా తండ్రి అని, భర్త అని చూడకుండా చేసిన ఘోర అపరాధాన్ని క్షమించకుండా సాక్ష్యం చెప్పిన కూతురు మరియు తల్లినీ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ విశ్వాస్ రెడ్డి, విచారణా అధికారి డిఎస్పీ ఉపేందర్ రెడ్డి (ప్రస్తుతం అదనపు ఎస్పీ) కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అయినా ఏఎస్ఐ - దల్లు సింగ్, ఎం. భాస్కర్ , హెచ్ సి ప్రభాకర్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నిర్మల్ మున్సిపాలిటీలో ఏసీబీ దాడులు



**నిర్మల్ / జూన్ 5 ( తెలంగాణ సేన న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** నిర్మల్ మున్సిపాలిటీలో గురువారం రోజు ఏసీబీ దాడులు నిర్వహించారు.6000 రూపాయలు లంచం తీసుకుంటూ దొరికిన సీనియర్ అసిస్టెంట్ ,ఆర్ ఐ సంతోష్, కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్ సోయాబ్. ఏసీబీ కి దొరికిపోయారు. నిర్మల్ మున్సిపాలిటీలో వరుసగా లంచాలు తీసుకుంటూ ఎన్నిసార్లు దొరికిన ఇదే తథంగం కనబడుతుందని ప్రజలు వాపోతున్నారు. ఎన్నిసార్లు ఏసీబీ దాడులు చేసిన దొరికినప్పటికీ, అక్కడ పనిచేసే సిబ్బంది మాత్రం మారడం లేదని, నిర్మల్ మున్సిపాలిటీలో ఇదేతంగంతో ప్రజలు విసుగు చెందుతున్నారు. కానీ అధికారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. ఇకనైనా నిర్మల్ మున్సిపాలిటీ అవినీతికి అడ్డగా మారకుండా ప్రజల సంక్షేమం కొరకు పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎయిమ్స్ వద్ద అన్ని రకాల బస్సులను నిలుపుదల చేయాలి

పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 5:** బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి వద్ద అన్ని రకాల బస్సులను నిలుపుదల చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి డిమాండ్ చేశారు. ఎన్నో వ్యయ ప్రయాసాల కు ఓర్చి వచ్చే రోగుల ను ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల బస్సులను నిలుపుదల చేయాలన్నారు. ఎయిమ్స్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపాలని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారి పక్కన పేరుకే జాతీయ స్థాయి పెద్ద ఆసుపత్రి , వచ్చే రోగులకు సరియైన ప్రయాణ సౌకర్యాల లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. హైదరాబాదు నుంచి వచ్చే ప్రయాణికులు ఉప్పల్,ఘట్కేసర్ వరకు బస్సుల లో వచ్చి,అక్కడ నుండి ప్రైవేట్ వాహనలను ఆశ్రయించాల్సి వస్తుందని, వరంగల్,జనగాం ప్రాంతాల నుంచి వచ్చే వారు భువనగిరి, బీబీనగర్ వరకు వచ్చి,అక్కడ ప్రైవేట్ వాహనాలను కిరాయికి మాట్లాడ వలసి వస్తుందని ఇదే అదునుగా ప్రైవేట్ వాహనదారుడు ఇష్టారాజ్యంగా డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. 'మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు'గా అసలే రోగాలు,నొప్పులతో ఆసుపత్రికి బయలుదేరిన ప్రయాణికులకు సరైన బస్సు సౌకర్యం లేక,ప్రైవేటు వాహనాలను ఆశ్రయించలేక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు.ఆలేరు, భువనగిరి ఎమ్మెల్యేలు చొరవ చూపి బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపేలా చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.

# స్వర్ణ గిరిలో తిరుప్పావడ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 5:** స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో వెంకటేశ్వర స్వామి అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ ను సమర్పించారు. కలియుగ ప్రత్యక్ష దైవం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో సకల ప్రాణ కోటికి ఆహార కొరత లేకుండా ఉండటం , స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడా అంటారు అని వేద పండితులు నిర్వచనం చెప్పారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది అని సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని, లడ్డు, వడ తదితర పిండి వంటలను శ్రీవారికి నైవేద్యంగా తయారుచేసి పెడతారని వివరించారు. వేద పండితులు మంత్రోచ్చరణములతో స్వామివారికి అర్పించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా జరిపించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కనుల పండగ తిలకించారు. పద్మావతి గోదాదేవి సమేత జగదేక చక్రవర్తి వెంకటేశ్వర స్వామి పట్టు పితాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచ్చిత స్వర్ణ భరణాలతో పరిమళ భరిత పుష్పమాలతో అలంకరించి స్వామివారికి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు స్వామివారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ, భక్త జనులు గోవింద నామ స్మరణములతో, మేలతాల మృదంగా వాయిద్య మంగళ వాయిద్య ధ్వనుల మధ్య శ్రీ స్వామి వారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ ల వి త్యాగాలు రెడ్డి, రావు కు భోగాలు అని రాసినందుకు అరెస్టు లా ?

ఖండించిన జాయింట్ యాక్షన్ కమిటీ

బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ విశారదన్ పిలుపు మేరకు చేపట్టిన కార్యక్రమం



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 5:** త్యాగాలు బీసీ ఎస్సీ ఎస్టీ లవి భోగాలు రెడ్డి రావు లవి అని గన్ పార్క్ వద్ద రాసినందుకు, జీర్ణించుకోలేని అగ్రకుల పాలకులు అరెస్టు లు చేయడాన్ని బిసి ఎస్సీ ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ ఖండించింది బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం రాజధాని గన్ పార్క్ వద్ద బీసీ, ఎస్సీ, ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ అమర వీరుల స్తూపం పై రాయడం జరిగింది అన్నారు. నిజాన్ని రాస్తే జీర్ణించుకోలేని తెలంగాణ అగ్రకుల పాలన వ్యవస్థ అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జేఏసీ రాష్ట్ర కో -కన్వినర్ లు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, రాసాల వినోద్ యాదవ్ ,రాష్ట్ర నాయకులు దాసోజు లలిత, రాజ్ కమల్, బింగి రాము యాదవ్, కార్తీక్ ఏకలవ్య జిల్లా నాయకులు లింగస్వామి మహారాజ్, సైదులు, భవాని,హర్ష, సురేష్, నర్సింగ్ మహారాజ్, శివ మహారాజ్, గణేష్, ప్రవీణ్ కుమార్, వేంకార్, బాబు మహారాజ్, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**ముథోల్:05మే /తెలంగాణ సేన న్యూస్:** మండల కేంద్రమైన ముథోల్ తోపాటు మండలంలోని విట్టోలి గ్రామాల్లోఎంపీడీవో శివకు మార్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవా న్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అమృత్ ఆరోవర్, విట్టోలి గ్రామాల్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రపంచ పర్యావరణ ది నోత్సవాన్ని పురస్కరిం చుకొని గ్రామాల్లో మొక్కలను నాటడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ ను ఉపయోగించకుండా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దా లని అన్నారు. అనంతరం మొ క్కలను నాటి పర్యావరణం గురించి ప్రతిజ్ఞ చేసి అవగాహ న కల్పించారు.ఈ కార్యక్రమం లో ఏపీఓ శిరీష , ఉపాధి హామీ సిబ్బంది గ్రామపంచాయతీ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల రిజర్వేషన్ ఎత్తివేయాలని కేంద్రం కుట్ర చేస్తుంది

ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

వికలాంగుల సంక్షేమ శాఖ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలి

ఇచ్చిన హామీల అమలు కోసం దశల వారిగా ఉద్యమం

జూన్ 5 నుంచి 30 వరకు గ్రామాల లో సర్వేలు

ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 5:** ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి వికలాంగుల రిజర్వేషన్లను ఎత్తివేయాలని కేంద్రం కుట్రలు చేస్తుందని ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ఆరోపించారు. గురువారం ఆత్మకూరు( ఎం) మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి ) మండల కమిటీ సమావేశం పచ్చ బిక్షపతి అధ్యక్షతన జరిగింది.సందర్భంగా మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు కోసం దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.కేంద్రంలో మోడీ అధికారం లోకి వచ్చి 11 సంవత్సరాల కాలంలో వికలాంగులను అన్ని రంగాల లో మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల చట్టాల అమలు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు..నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2016 ఆర్ పి డి చట్టాలను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల ను అడ్డుకుంటామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డుకు 35 కిలో బియ్యం ఇవ్వాలని ,ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని చెబుతుంది అని నేడు వికలాంగులు పేదల కారా అంటూ వికలాంగులకు సన్న బియ్యం వద్దా అందుకోసం వికలాంగులకు 35 కిలోల బియ్యం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని జీవో విడుదల చేసిందని, దాన్ని ఎందుకు అమలు చెయడం లేదన్నారు. ప్రతి జిల్లాలో వికలాంగుల సంక్షేమ శాఖ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు స్థానిక సంస్థలు నామినేటెడ్ పోస్టులు హామీ ఇచ్చిన మాట ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. మన పక్క రాష్ట్రంలో చెన్నైలో రాష్ట్ర మొత్తాన్ని గ్రామ పంచాయతీలో నామినేటెడ్ పోస్టుల అమలు చేయడం జరిగింది అని మీరు ఇచ్చిన హామీలకు ఎందుకు అమలు చేయలేదని వెంటనే నామినేటెడ్ పోస్టులు అమలు చేయాలని డిమాండ్ చేశారు .పెన్షన్ రూ.6000 లకు పెంచకుండా వికలాంగులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం వికలాంగులకు ఎందుకు కల్పించడం ఇప్పటికైనా వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.సామూహిక ప్రాంతాలను అవరోధ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన రాష్ట్రంలో అమలు కావడం లేదని అన్నారు.మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వికలాంగుల సమాఖ్యల ను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగుల సమస్యలపై జూన్ 5 నుంచి 30 వరకు రాష్ట్ర పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా మండల గ్రామాల్లో సర్వేలు నిర్వహిస్తామని తెలిపారు. సర్వేలో గుర్తించిన సమస్యలపై దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల గౌర అధ్యక్షులు వేముల బిక్షం ,మండల అధ్యక్షులు రచ్చ బిక్షపతి ,ఎంపీ ఆడి మండల ప్రధాన కార్యదర్శి సుధాగాని వెంకన్న ,కోశాధికారి బుర్ర మధు ,ఉపాధ్యక్షులు బద్దం హరిబాబు, సహాయ కార్యదర్శి బి రాములు, ఘనగాని చంద్రయ్య, చందు, జోగ హేమలత ,శ్రీను ,మజ్జిగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నందనం లో నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రం తక్షణమే ప్రారంభించాలి



కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సీఎం కు బహిరంగ లేఖ

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 5:** నందనం లో నీర తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని , సీఎం రేవంత్ రెడ్డి కి కల్లు గీత కార్మిక సంఘం బహిరంగ లేఖ విడుదల చేశారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎం కు జిల్లాలోని కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు కార్యక్రమంలో పాల్గొన్న కేజీ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు మాట్లాడుతూ, శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి జిల్లాలోని తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో రానున్న సందర్భంగా జిల్లాలో గీత కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి రూ .8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగింది అని బిల్డింగ్ నిర్మాణం పూర్తి అయింది అన్నారు. అందుకు సంబంధించిన మిషనరీ నిర్మాణం ఏర్పాటు చేశారు అని కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నేడు వృధాగా పడి పడి ఉన్నది అని , అసంపూర్తి పనులు పూర్తి చేసి ప్రారంభించాలని అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి మొర పెట్టుకున్న, ఎలాంటి స్పందన లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి, కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.కల్లుగీత కార్మిక సంఘం పోరాట ఫలితంగా గతంలో నందనం లో నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది అని ఇక్కడ ఐదు ఎకరాలు టాడి కార్పొరేషన్ కు భూమిని కొనుగోలు చేసి,విస్తారంగా తాటి ఈత చెట్లు ఉండట చెప్పుకోదగ్గ విషయం. దీనిని పట్టించుకోకపోవడం తో వృధాగా పడి ఉండి మిషనరీ భాగాలు తుప్పు పడుతున్నాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిషనరీ ఏర్పాటు చేసినప్పటికీ ,ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయి అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభమైతే జిల్లా రాష్ట్రము లోని వివిధ ప్రాంతాల నుంచి నీరా సేకరించి ఇక్కడ శుద్ధి చేయవచ్చు. బాటిలింగ్ చేసి మార్కెటింగ్ లో అమ్మకాలకు పెడితే జిల్లాలోని గీత కార్మికులకు ఉపాధి అవకాశం దొరుకుతాయని అన్నారు. హైదరాబాదు నెక్ లెస్ రోడ్ లోని నీరా కేఫ్ కు, వివిధ ప్రాంతాలకు సమృద్ధిగా నీరా ను పంపిణీ చేయవచ్చు. ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన పానీయాన్ని అందించవచ్చు. నీరా తో బెల్లము చక్కర, చాక్లెట్లు తదితర పదార్థాలు తయారు చేయవచ్చు. తాటి ఈత కమ్మల (ఆకులు) ద్వారా బుట్టలు, బ్యాగులు, దండలు తదితర ఫ్యాన్సీ వస్తువులు తయారు చేయవచ్చు అని తద్వారా గీత కార్మిక కుటుంబాల మహిళలు, యువతీ, యువకులకు జీవనోపాధి కలుగుతుంది అని, ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని, అసంపూర్తి పనులను పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.. జిల్లాలో 298 టిసిఎస్ లో 52 టిఎఫ్టి లలో మొత్తం 350 సంఘాలలో 14262 మంది ప్రభుత్వ లెక్కల ప్రకారం గీత కార్మికులు కల్లుగీత వృత్తి చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం గీత కార్మికులకు వృత్తి రక్షణ కోసం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు 597 మంది కార్మికుల వరకు మాత్రమే ఇవ్వడం జరిగింది అని ,మిగతా కార్మికులకు అందలేదు జిల్లాలోని గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచలు అందించాలని విన్నవించారు. జిల్లాలో ఇటీవల గీత వృత్తి చేస్తూ ప్రమాదాలకు గురై మృతి చెందిన 14 మంది శాశ్వత వికలాంగులైన 49 మంది తాత్కాలిక వికలాంగులైన 26 మంది మొత్తం 89 మంది గీత కార్మికులకు మందికి సుమారు మూడు కోట్ల రూపాయలను విడుదల చేసి బాధిత కుటుంబాలకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో తాటి ఈత చెట్ల పెంపకానికి 50 సొసైటీలకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేటాయించిన ఐదు ఎకరాల భూమికి బోరు మోటర్ కు నిధులు కేటాయించి నీటి వసతి కల్పించాలి అని గీత కార్మికులందరికీ వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేసిరూ .4000 పెన్షన్లు అందించాలని పైన పేర్కొన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని జిల్లా కమిటీ తరఫున కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య. జిల్లా ఉపాధ్యక్షులు భువండ్లపల్లి బాలరాజు. బత్తుల లక్ష్మయ్య. అంతటి అశోక్. మారగోని అశోక్. అబ్బగాని బిక్షం. జిల్లా నాయకులు ఎర్ర రవీందర్. కూనూరు మల్లేశం. మునుకుంట్ల లెనిన్. మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం రాజ్యాధికారం



గిరిజన హక్కుల సంఘం

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** తెలంగాణ ప్రాంతంలో భూమి, భుక్తి, విముక్తి, వెట్టిచాకిరి వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం, నైజాంతో పోరాడిన చరిత్ర గిరిజనులకు ఉన్నది. దొరల దౌర్జన్యానికి వ్యతిరేకంగా, ప్రాణ త్యాగం చేసిన ఠాను నాయక్, బిర్సా ముండా, కొమరం భీమ్ వారసత్వాన్ని కొనసాగిస్తూ, వివక్షత, వెనుకబాటు తనానికి, అసమానతలకు వ్యతిరేకంగా, ఆంధ్ర ప్రాంత పెత్తందారుల దోపిడీకి, ఆధిపత్యానికి వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, గిరిజనులు కూడా సబ్బండ వర్గాలతో కలిసి ఉద్యమంలో భాగస్వాములై, ఎన్నో త్యాగాలు చేసిన చరిత్ర ఉంది. ఉద్యమాల ద్వారానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైతుందని, లాబింగ్ల ద్వారా ,ఎన్నికల్లో గెలిచే ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల సంఖ్య ద్వారా తెలంగాణ రాష్ట్రం రాదని, ఉద్యమాల ద్వారానే తెలంగాణ రాష్ట్ర సిద్ధిస్తుందని, ఎన్నో పోరాటాలలో భాగస్వాములై, ఎన్నో త్యాగాలు చేసిన గిరిజనులు, 2014లో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మాకు సంబంధించిన సమస్యలు పరిష్కారం అవుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. 500 జనాభా గల తండాలను, గూడాలను, గ్రామపంచాయతీగా గుర్తించిన వాటికి సరైన అభివృద్ధి నిధులు కేటాయించకపోవడం వల్ల అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదు. మేమెంతో మాకు అంత వాటా కావాలని, 10 శాతం రిజర్వేషన్ కూడా ఆశించిన స్థాయిలో అమలు కాలేదు. భూమిలేని నిరుపేద గిరిజనులకు 3 ఎకరాల భూమి పంపిణీ జరగలేదు. ప్రైవేటీకరణలో రిజర్వేషన్ అమలు కాలేదు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. 1/70 చట్టం, పిసా చట్టాలను సరిగ్గా అమలు కాలేదు. భౌగోళిక తెలంగాణ ఏర్పడ్డ, ప్రజాస్వామిక తెలంగాణ కోసం, అమరవీరుల ఆశయ సాధన కోసం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం, వెనుకబాటు నిర్మూలన కోసం, గిరిజన స్త్రీల రక్షణ కోసం, వివక్షతకు వ్యతిరేకంగా, ప్రజాస్వామిక తెలంగాణ ఆకాంక్షల కోసం, సబ్బండ వర్గాలతో గిరిజనులు కలిసి ఉద్యమించవలసిన అవసరం ఉంది. ఈ క్రింద తెలుపబడిన డిమాండ్ల సాధన కోసం, నిర్వాసిత సమస్య వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులను చైతన్యం చేసి, సంఘటితపరిచి ఐక్య ఉద్యమాలు నిర్మించి, డిమాండ్లు సాధించుకోవాల్సిన అవశ్యకత ఉంది. అందులో భాగంగానే ప్రజాస్వామిక శక్తుల కలుపుకొని, తెలంగాణ రాష్ట్రంలో గిరిజన హక్కుల సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, ముందుకు పోవలసిన అవసరం ఎంతో ఉందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులకు విజ్ఞప్తి చేస్తున్నాం. గత ప్రభుత్వాలు గిరిజన హక్కుల పట్ల వివక్షతను చూపడం వల్ల, గిరిజనుల ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. ప్రస్తుతం ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా, గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో హామీలు, వాగ్దానాలు చేసింది. వాటి అమలు కోసం రాజీలేని పోరాటాలతో సాధించుకోవాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో ఈ నూతన గిరిజన హక్కుల సంఘని ఏర్పాటు చేస్తున్నాము. మా పోరాటంలో భాగస్వాములై, సమస్యలు సాధించుకోవడానికి సంఘటితం కావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులను విజ్ఞప్తి చేస్తున్నాం. అందులో భాగంగా ఈనెల 5వ తేదీన సంఘ నిర్మాణానికి సంబంధించిన డిక్లరేషన్ ను హైదరాబాద్ కేంద్రంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విడుదల చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేస్తూ, మా సంఘానికి చేదోడు వాదోడుగా ఉండి మమ్ములను ప్రోత్సహించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులను కోరుతున్నాం.

డిమాండ్స్:

1. భూమి లేని గిరిజనులకు 3 ఎకరాల భూమి ప్రభుత్వమే కేటాయించాలి.
2. 5 డ 6 షెడ్యూల్ ను సంపూర్ణంగా అమలు చేయాలి.
3. మైదాన ప్రాంత గిరిజనుల కోసం అభివృద్ధికై ప్రత్యేక ఐటిడిఏ లను ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులను కేటాయించాలి.
4. గ్రామపంచాయతీలుగా గుర్తించిన గిరిజన తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి.
5. ఏజెన్సీలో 1/70, పీసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి.
6. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జీవో నెంబర్ .3ను పునరుద్ధించాలి.
7. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో పాల్గొన్న గిరిజన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి.
8. ఠాను నాయక్ స్తూపాన్ని రాష్ట్ర రాజధాని కేంద్రంగా ఏర్పాటు చేసి ఠాను నాయక్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో బోధించాలి.
9. గిరిజన సంస్కృతిలో భాగమైన తీజ్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలి.
10. గిరిజన మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి.
11. ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని రక్షించుకుందాం.
12. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.
13. చదువుకున్న గిరిజన నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.
14. గిరిజన నిరుద్యోగులకు 5000 రూపాయల నిరుద్యోగ భృతిని ప్రభుత్వమే కేటాయించాలి.
15. తెలంగాణ విద్యార్థి అమరుల స్థూపాన్ని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలి.
16. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.
17. ఉద్యమకారుల కుటుంబాలకు విద్య ఉద్యోగాలలో రాజకీయాలలో రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలి.
18. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలి
19. ఇతర రాష్ట్రాలలో ఉద్యమకారులకు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నట్లుగా తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 30000 గౌరవ వేతనాన్ని ప్రతినెల ఇవ్వాలి.
20. ఉద్యమకారులకు ఆరోగ్య భీమా 20 లక్షల వరకు ఏర్పాటు చేసి అందించాలి.
21. తొలి మలిదశ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కొరకు సంక్షేమ బోర్డును ఏర్పరిచి తెలంగాణ సంక్షేమ బోర్డు నిధులు అమరుల కుటుంబాలకు సంక్షేమ నిధిని అందించాలి.
22. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి అమరవీరుల స్తూపాన్ని ఏర్పాటు చేయాలి.
23. ప్రైవేట్ రంగాల్లో గిరిజనులకు రిజర్వేషన్ కల్పించాలి.

- గిరిజన హక్కుల సంఘం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిరిజన హక్కుల సంఘం నూతనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సంఘానికి నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర కమిటీకి ముఖ్య సలహాదారులుగా గుగులోత్ కిషన్ నాయక్ గారిని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కన్వీనర్ గా బానోతు రామారావు గారిని ఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర కో కన్వీనర్లుగా ఇస్లావత్ తిరుపతి , మాలోత్ బాలు నాయక్,భూక్య శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా బానోత్ సంతోష్, మూడ్ శంకర్, కొర్ర రాజు నాయక్, బానోతు లక్పతి నాయక్, బానోత్ రాజారాం, ఇస్లావత్ రాజేందర్, బానోత్ నరేష్ తదితరులను రాష్ట్ర కమిటీగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

# ఆపరేషన్ కగర్ ను వెంటనే ఆపివేయాలి



నిర్మల్ అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల పక్షం నల్ల బ్యాడ్జీలతో నిరసన

**నిర్మల్ /జూన్05/తెలంగాణ సేన న్యూస్:** మధ్యభారతంలో అడవులను కార్పోరేట్లకు అప్పగించాలనే ఉద్దేశంతోటి వాటిని రక్షిస్తున్న మావోయిస్టులను ఆదివాసులను చంపి వేసే ఉద్దేశం తోటి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగారును వెంటనే ఆపివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నిర్మల్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని వనరులను కారు చౌకగా కార్పోరేట్లకు అప్పజేప్పడంలో భాగంగానే ప్రజా ఉద్యమాల పైన పోరాటాల పైన సాయుధ పోరాటాల పైన తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ఆపరేషన్ కగార్ పేరుతో ఎన్కౌంటర్లకు దిగుతున్నదని ప్రజా ఉద్యమకారులను నిర్మూలనకు ఒడిగట్టిందని నేతలు విమర్శించారు. మేధావులు, ప్రజా ఉద్యమకారులు దీనిని ఆపివేయాలని మావోయిస్టుల తోటి చర్చలు జరపాలని రాజ్యాంగాన్ని రక్షించాలని ప్రతిపాదిస్తుంటే కేంద్రం మాత్రం వారి నిర్మూలనకు పూనుకుంటున్నదని తక్షణమే ఇప్పటికైనా బూటకపు ఎన్కౌంటర్లు చేయడం మానివేసి మావోయిస్టుల తోటి చర్చించి ఆదివాసులను దేశ వనరులను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శాంతి చర్చల కమిటీ నాయకులు అజయ్ టిటీజేఏసీ జిల్లా చైర్మన్ ఆరేపల్లి విజయ్ కుమార్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు రమేష్ సిపిఐ ఎంఎల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య నిర్మల్ జిల్లా కార్యదర్శి కే రాజన్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ సిపిఐ సీనియర్ నాయకులు ఎస్ఎన్ రెడ్డి న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె రాజు, ఎస్సీ ఎస్టీ అక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర నాయకులు డి రాములు టి యు సి ఐ జిల్లా కార్యదర్శి రామ లక్ష్మణ్ పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఏఐఏడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు తిరుపతి ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి నాగేల్లి నరసయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు తో అనువైన పంటల సాగు కు చొరవ తీసుకోవాలి

ఖరీఫ్ సీజన్ రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

గంధ మల్ల ప్రాజెక్టును మూడు టీఎంసీల సామర్థ్యం కు పెంచాలి,

కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను అరికట్టాలి

రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయండి

అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించారు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేనా న్యూస్, జూన్ 5:** భూసార పరీక్ష చేసి అనువైన పంటల సాగుకు వ్యవసాయ అధికారులు చొరవ తీసుకోవాలని, రైతాంగంలో నెలకొన్న అయోమయం ను తొలగించాలి అని ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అడవయ్య బేజాడి కుమారు లు డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో,కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు.సందర్భంగా మాట్లాడుతూ,ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కల్తీ విత్తనాలు ఎరువులు, పురుగుల మందులను అరికట్టాలని, బ్యాంకు రుణాలను ఇవ్వాలని కోరారు.గంధ మల్ల ప్రాజెక్టు సామర్థ్యం మూడు టీఎంసీల కు పెంచాలి అని ప్రభుత్వం అందుకు తగిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులు కు ఉంది అని, ఎటువంటి వ్యవసాయ ప్రణాళికలు లేకుండా, గత ఐదు సంవత్సరాల నుంచి సాగు చేస్తున్నారని , మార్కెట్ లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వలన రైతాంగం కొనుగోలు చేసి మోస పోతున్నట్లు తెలిపారు. సంవత్సరంలో కనీసం ఐదు ,ఆరు లక్షల ఎకరాల వరకు దిగుబడి తగ్గి రైతులు నష్టాలు పాలు అయ్యారు అని వివరించారు. రైతాంగానికి కావలసిన విత్తనాలను 20 శాతం మాత్రమే ప్రభుత్వ రంగ సంస్థల అంద జేస్తున్నాయని దీనిని ఆసరాగా చేసుకొని, ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు విచ్చలవిడిగా నాణ్యతలేని విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న వీటిపై రైతాంగం ఆధార పడవలసిన దురదృష్టకర పరిస్థితులు అని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన విత్తనాలను రైతాంగానికి అందించాలని, కల్తీ విత్తనాలను అరికట్టాలని, విత్తనాలపై కార్పొరేట్, బహుళ జాతి కంపెనీల ఆధి పత్యమును అరికట్టాలి అన్నారు. 2014 నుంచి విచ్చలవిడిగా రాజకీయ పార్టీలు రుణ మాఫీల ప్రకటనలు చేయడంతో బ్యాంకు లు రైతాంగానికి రుణాలు ఇవ్వడంలో వెనక అడుగు వేస్తున్నాయని , బ్యాంకు రుణాలను ఇవ్వాలని ప్రభుత్వాలకు మొర పెట్టుకున్న రుణాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తపరిచారు. చిన్నా, సన్న కారు రైతులందరికీ భూములకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు .కౌలు రైతులతో పాటు మొత్తం రైతాంగానికి ఖరీఫ్ సీజన్ లో ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా సరఫరా చేయాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్, ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య , ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, మామిడాల బాల మల్లేష్, సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి , తమ్ముడి అంజయ్య, కోశాధికారి బర్మబాబు , జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆర్ సీత, పి వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, డివిజన్ నాయకులు బుడిగె లక్ష్మయ్య, సమర సింహారెడ్డి, భూష శ్రీశైలం, బడికే ఉపేందర్ , ఇక్కిరిసిద్దులు, గడ్డం మంకయ్య , కుర్రి మార్కండేయ, గోరుగంటి ముత్యాలు,సుంచు రాములు, తదితరులు పాల్గొన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం

# పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

**నర్సంపేట తెలంగాణ సేన:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పోలీస్ పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమం స్వచ్ఛంద సంస్థల సమాఖ్య మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో జరిగినది. నర్సంపేట పోలీస్ సిఐ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ వాయు కాలుష్యం నీటి కాలుష్యం పెరిగిపోయి మానవ మనుగడకే ప్రమాదం ఏర్పడి కార్బన్ రసాయనలతో ఆక్సిజన్ దినదినం తగ్గిపోతున్నదని కార్బన్ డయాక్సైడ్ పెరిగిపోతున్నదని దీనికి కారణం అడవుల నరికివేత విచ్చలవిడిగా వాహనాల వాడకంతో కాలుష్యాలు పెరిగి అదేవిధంగా పంటలలో అధిక ఉత్పత్తుల కోసం విశరసాయనాలను విచ్చలవిడిగా భూమిపై వాడి భూమిని కూడా కలుషితం చేయడంతో పంట గింజలలో కూడా కాలుష్యం నిండిపోతున్నాయి అని అన్నారు. తద్వారా ఆ పంటల ఉత్పత్తులను ఆహారంగా తీసుకున్న మనకు భయంకరమైన కొత్త కొత్త క్యాన్సర్ లాంటి వ్యాధులు ఎన్నెన్నో వస్తున్నాయని అన్నారు వాహనాలు విడుదల చేసే కాలుష్యాలతో ఢిల్లీ ముంబై లాంటి పట్టణాలలో వాహనాలు తిరగడానికి పరిమితులు నియంత్రిస్తు సరి సంఖ్య బేసి సంఖ్య లాంటి పద్ధతులను అవలంబించే దుర్భర పరిస్థితి వచ్చిందని ఆక్సిజన్ కరువైపోయి పెట్రోల్ బంకులలో పెట్రోల్ లాగా ఆక్సిజన్ కూడా బంకులలో అమ్మే దుర్భర స్థితులు వస్తాయన్నారు వీటన్నిటికీ పరిష్కారం ఆక్సిజన్ విడుదల చేసి కార్బన్డయాక్సైడ్ ను పీల్చుకొనే మొక్కలను నాటడమే కాక వాటిని సంరక్షించి వృక్షాలుగా తయారు చేసే బాధ్యత ప్రభుత్వాలుగాక ప్రతి మనిషి కూడా బాధ్యతగా తీసుకొని ఒక చెట్టు పోతే పది చెట్లను నాటే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. కాలుష్యానికి కారణం అయిన ప్లాస్టిక్ వాడకం కూడా తగ్గించాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది ఎస్సై రవి కుమార్ ఏసైలు కానిస్టేబుళ్లు హోంగార్డులు మరియు వినియోగదారులు మరియు స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్ బెజ్జంకి ప్రభాకర్,ఎర్రబోయిన రాజశేఖర్, కాసుల వెంకటా చారి మొదలైన వారు పాల్గొన్నారు అనంతరం అటవీ శాఖ మరియు స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో పాకాల అభయారణ్యంలో ఔషధ మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో వినియోగదారుల మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్ కాసుల రవికుమార్ లు మాట్లాడుతు పర్యావరణ కాపాడడానికి అడవులను కాపాడాలని మొక్కలను పెంచాలని వాతావరణాన్ని కలుషితం కాకుండా శిలాజ ఇంధనాలైనా బొగ్గు పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించాలని వాహనాల వాడకాన్ని తగ్గించాలని ఆధా చేయాలని కోరినారు విశ రసాయనాలతో వాయు కాలుష్యాలతో భూమి వేడెక్కి ఓజోన్ కొరకు రంధ్రం పడకుండా కట్టుదిట్ట అయిన చర్యలు ప్రభుత్వాలు ప్రజలు పటిష్టంగా





తీసుకుంటేనే ఆక్సిజన్ పుష్కలంగా లభించి మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు ఎఫ్ఆర్ఓ రవికిరణ్ డిఆర్ఓ రీనా మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బెజ్జంకి ప్రభాకర్ కాసుల వెంకటాచారి మరియు అటవీ శాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

### నర్సంపేట పట్టణంలో సీజ్ సప్లై

# షాపులను సందర్శించిన ఇమ్మడి బాబు



**నర్సంపేట తెలంగాణ సేన:** నర్సంపేట పట్టణంలోని సీడ్స్ సప్లై షాపులను సందర్శించి సీడ్స్మరియు విత్తనాల సప్లై బస్తాలు గానీ ప్యాకెట్ల గాని రేట్లను సేటును అడిగి తెలుసుకున్న దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు

**ఈ సందర్భంగా మాట్లాడుతూ....**

వర్షాకాలం సీజన్ వచ్చిందంటే సీడ్స్ సప్లై షాపు ఓనర్లు రైతులకు కల్తీ విత్తనాలు అమ్ముకుంటూ రైతులను మోసం చేస్తున్నారు గత సంవత్సరం చూసుకుంటే మంగళ సీడ్ కంపెనీ కల్తీ విత్తనాల మూలాన నష్టపోయిన రైతులు గురించి మళ్లీ ఈ సంవత్సరంలో జరగకుండా ఉండాలి ఒకవేళ కల్తి విత్తనాలమ్మిన బ్లాక్ లో విత్తనాలమ్మిన ఆ షాపులు వెంటనే అగ్రికల్చర్ అధికారులు సీజ్ చేయాలని డిబిఆర్పి సంఘము నుండి డిమాండ్ చేయుచున్నాము.

# మానవతావాది గడ్డం సుభాష్



**ముధోల్:జూన్05:తెలంగాణ సేన న్యూస్:** ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ లోని ముక్తాదేవి నగర్ లో గల 8 సంవత్సరాలున్న అభిరామ్ అనే ఓ బాలుడు బుధవారం రాత్రి వారి ఇంటి ముందర రోడ్డుపై ఆడుతుండగా అనుకోకుండా చేయి విరిగింది.ఏమి చేయాలో తోచలేని పరిస్థితుల్లో అబ్బాయి తల్లిదండ్రులు ఎంతో ప్రాణాలు కాపాడిన స్థానిక వాసి గడ్డం సుభాష్ ను చరవాణి ద్వారా సంప్రదించగా మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి వారికి మెరుగైన చికిత్స కోసం భైంసా లోని జిడి ఆర్ హాస్పిటల్ కి పంపించారు.గడ్డం సుభాష్ అనారోగ్యంతో ఉన్నప్పటికీ సహాయం కోరిన వారి పట్ల ఎల్లప్పుడూ నేనున్నానంటూ స్పందిస్తున్నారు.స్వతహాగా తన ఆరోగ్యం బాగా లేకున్న సహాయం కోరిన వారికి కాదనకుండా తన స్వంత వాహనంలో అతని సోదరుడితో మంచి ఆసుపత్రికి పంపించడమే కాకుండా అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలన్నారు.దీంతో బాలుడి కుటుంబ సభ్యులు గడ్డం సుభాష్ కు చికిత్స అందజేసిన వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ తోనే భవిష్యత్తు తరాల మనుగడ

వాకర్స్ అసోసియేషన్ ఉద్యోగులు విద్యార్థులకు అవగాహన

ఎన్ జి కళాశాల మైదానంలో గ్రీన్ ర్యాలీ టోపీలు, బట్ట సంచులు పంపిణీ

జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

పర్యావరణ ఇంజనీర్ ఎం వెంకన్న



**నల్లగొండ, తెలంగాణ సేన న్యూస్, జూన్ 5:** భవిష్యత్తు మానవాళి మనుగడ కు, పర్యావరణ ను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని, పర్యావరణ ఇంజనీర్ ఎం వెంకన్న ఉద్బోధించారు. గురువారం కాలుష్య నియంత్రణ మండలి నల్లగొండ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో , జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని, పెద్ద ఎత్తున గ్రీన్ ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్ జి కళాశాల మైదానంలో వాకర్స్ , ఉద్యోగస్తులు, విద్యార్థులు తో కలిసి చేపట్టిన గ్రీన్ ర్యాలీ అనంతరం టోపీలు, బట్ట సంచులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, మానవాళి తోపాటు ఇతర జీవరాశులు మనుగడ సాగించాలి అంటే ప్రకృతిని పరిరక్షించు కోవడమే ముఖ్యం అని సూచించారు.స్థలం ఉన్న ప్రతి ప్రదేశాలలో చెట్లను విరివిగా నాటాలని, తద్వారా కాలుష్యం నియంత్రణ కలిగి మానవాళికి ప్రాణవాయువు లభిస్తుంది అన్నారు. ముఖ్యంగా నిషేధిత ప్లాస్టిక్ కవర్ లు, ఇతర వస్తువులను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కనీస ధర్మంగా పాటించి ఇతరులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దృఢమైన నిర్ణయంతో కాలుష్యం ఉత్పత్తి చేసే వాటిని ఎట్టి పరిస్థితుల్లో వినియోగించ వద్దని తద్వారా రాబోయే తరాలకు అన్యాయం చేసిన వాళ్ళము గా మిగులు తామని వివరించారు. ప్రతి మానవ జీవి తమ వంతు కర్తవ్యం గా, పర్యావరణ పరిరక్షణ కోసం పల్లె, పట్టణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో , పర్యావరణ ఇంజనీర్ , శంకర్ బాబు, సహాయ పర్యావరణ ఇంజనీర్, డాక్టర్ పురుషోత్తం రెడ్డి, సహాయక పర్యావరణ శాస్త్రవేత్త, టి జి పి సి బి సిబ్బంది, డాక్టర్ పుల్లారావు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభకు

# హాజరైన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు



**నర్సంపేట తెలంగాణ సేన :** అమెరికా డల్లాస్ లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కార్యక్రమాలలో భాగంగా అమెరికా పర్యటనలో ఉన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు గండ్ర వెంకట రమణ రెడ్డి, చల్ల ధర్మా రెడ్డి, ఈరోజు సియోటెల్ నగరంలో పర్యటనకు వెళ్లగా ఎన్ఆర్ఐ యూఎస్ఏ విభాగం %ఖ%. వంశి రెడ్డి మరియు వారి మిత్ర బృందం విమానాశ్రయంలో స్వాగతం పలికి, కార్ ర్యాలీ నిర్వహిచి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. అనంతరం సియాటెల్ లో ఉన్న (మైక్రోసాఫ్ట్ క్వాడ్రియే%శీ%ట్ ఆఫీస్ )అంతర్జాతీయ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది

# కందకట్ల సిద్దురెడ్డి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం హైదరాబాద్ శంషాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సిద్దురెడ్డి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం విందు భోజన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని పర్యావరణ పరిరక్షణ దినోత్సవం రోజున నా జన్మదినం జరుపుకోవడం సంతోషంగా ఉందని, నా జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం వివిధ ప్రాంతాల్లో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గజ్వేల్ లో ఈరోజు పర్యావరణ పరిరక్షణ దినోత్సవం నిర్వహించి విందు భోజనం అందజేసి మొక్కలు అందజేయడం సంతోషంగా ఉందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

# భూసమస్యల పరిష్కారానికి భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ /జూన్05/తెలంగాణ సేన న్యూస్:** ప్రజల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం మామడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించి అమలులోకి తెచ్చిందని తెలిపారు. కుంటాల మండలంలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు రెండో విడత భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వర్తించబోతున్నామని చెప్పారు. గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు సక్రమంగా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

170 మందికి హైదరాబాద్‌లో శస్త్రచికిత్సలు



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 05::** జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ల రెండో విడత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. హుజరాబాద్ మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, కాట్రపల్లి, కందుల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 800 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల్లో 175 మందికి కంటి చికిత్స అవసరమని గుర్తించారు. వీరిలో కంటి శుక్లాలు, చిన్నచిన్న కురుపులు, గడ్డలు ఉన్న 170 మందిని ఎంపిక చేసి, వారిని శంకర కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌కు తరలించారు. జయన్న ఫౌండేషన్ వ్యవసాయక అధ్యక్షుడు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు జరిగాయి. ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రోగులను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు.ఈ కార్యక్రమాన్ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుడిపాటి సరిత వాహనం ముందు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడమే కాకుండా, రోగులకు భోజన సదుపాయం కూడా కల్పిస్తామని తెలియజేశారు.త్వరలోనే హుజురాబాద్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఉచిత కంటి శిబిరాలు నిర్వహించి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపడతామని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఇలాంటి ఉచిత కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ చీకటి బతుకుల్లో వెలుగు నింపుకోవాలని జయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.కాగా, మొదటి వైద్య శిబిరంలో భాగంగా 3,000 మందికి పరీక్షలు నిర్వహించి, 500 మందికి పైగా ఆపరేషన్లు చేశామని, మిగతా వారికి కంటికి సంబంధించిన చుక్కల మందు పంపిణీ చేశామని జయపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత కంటి పరీక్షల పట్ల గ్రామ ప్రజలు జయన్న ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సు



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 05 :** ఈరోజు హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం గూడూరు, అంబాల గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని గత ప్రభుత్వం నిర్వహించిన ధరణి పోర్టల్ తో జరిగిన నష్టాన్ని రైతులకు వివరించి రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ యొక్క విశిష్టతను తెలిపి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ గారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ శోభారాణి రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# బుడిగజంగాల కాలనీ సందర్శించిన ప్రణవ్

- గతానికి భిన్నంగా కాలనీల అభివృద్ధి..

- ఏళ్ళుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న పనులకు ఒక్కొక్కటిగా మోక్షం..

- సమగ్ర ప్రణాళికతో పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 05 :** హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,అధికారులతో మాట్లాడి సమగ్ర ప్రణాళిక,కార్యాచరణ రూపొందిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని బుడిగ జంగాల కాలనీని ఆయన సందర్శించారు.కాలనీ సమస్యల పట్ల గతంలో కాలనీవాసులు వినతులు ఇవ్వగా ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి చొరవ చూపిస్తున్న ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని కొన్ని ప్రాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నమని,రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు,మండల నాయకులు,హనుమాన్ దేవస్థాన చైర్మెన్,డైరెక్టర్లు,మహిళా నాయకురాల్లు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,సెల్,సేవాదళ్,నాయకులు పాల్గొన్నారు.

**ప్రమాదస్థలాన్ని పరిశీలించిన ప్రణవ్..**

వరంగల్-కరీంనగర్ రహదరిలోని తుమ్మనపల్లి బ్రిడ్జి వద్ద జరిగిన ప్రమాద పరిస్థితిని పరిశీలించారు ప్రణవ్.ప్రమాదానికి గల కారణాలను స్థానిక సీఐ కరుణాకర్ ను అడిగి తెలుసుకున్నారు.రాజీవ్ రహదారిపై తరుచుగా ప్రమాదాలు జరుగుతుండడంతో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# నెయ్యితో ఇలా ఫేస్ ప్యాక్ ట్రై చేయండి బంగారు వర్ణంలో మెరిసిపోవడం పక్కా









ఆహారంలో నూనె కంటే నెయ్యి ఎల్లప్పుడూ మంచిదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే ఆయుర్వేదంలో కూడా నెయ్యి మంచి ఆరోగ్యకరమైన పదార్థం పిలుస్తారు. నెయ్యి తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నెయ్యితో ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన, ప్రకాశించే, మచ్చలేని చర్మాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అలాగే విటమిన్లు %ూ, ఇ, జు, ఖ ఉంటాయి. నెయ్యిని ఆహారంలో భాగంగా మాత్రమే కాకుండా.. చర్మానికి అప్లై చేయటం వల్ల కూడా మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది. ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది.

1 / 5

నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి. నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి.

2 / 5

మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి. మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి.

3 / 5

ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి. ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి.

4 / 5

ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

## ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా..

# వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?



ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం, లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు. ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రొటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

### ప్రొటీన్ బార్ల ప్రాబల్యం ఆరోగ్య ప్రదాతలా?

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రొటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రొటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రొటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.

### ప్రొటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు

గతంలో, ప్రొటీన్ బార్‌లు లేదా హై-ప్రొటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రొటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో, అవి విస్తృత ఫిట్‌నెస్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకున్నాయి. పెరుగుతున్న ఫిట్‌నెస్ పోకడలు, సోషల్ మీడియా వాటి విస్తృత వినియోగానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే, ఉదయాన్నే భోజనం వండుకోవడానికి సమయం లేని నేటి తొందరపాటు జీవనశైలిలో, ఈ బార్‌లు ఆఫీసు బ్యాగుల్లోకి దూసుకుపోయాయి. కానీ, ప్రొటీన్ బార్‌లు మీ అల్పాహారాన్ని భర్తీ చేయగలవా? నిపుణులు దీన్ని 'ఘోరమైన ఆలోచన'గా పరిగణిస్తున్నారు. ప్రొటీన్ బార్‌లు, ప్రొటీన్ పౌడర్ల మాదిరిగానే, సప్లిమెంట్ (అనుబంధ ఆహారం) కేటగిరీ కిందకు వస్తాయి.

### ప్రొటీన్ బార్‌లను ఎంత మోతాదులో తీసుకోవాలి?

కొన్ని ప్రొటీన్ బార్‌లలో 10 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది, అయితే 20 గ్రాముల ప్రొటీన్, 10 గ్రాముల ఫైబర్, చక్కెర లేని, మరియు జీర్ణ సమస్యలను కలిగించని స్వీటెనర్లు లేని బార్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. రోజుకు ఒకటి లేదా రెండు ప్రొటీన్ బార్‌లను అనుబంధంగా, రోజంతా సమతుల్య ఆహారంతో పాటు తీసుకోవడం ఆమోదయోగ్యంగా పరిగణించబడుతుంది.

### లాభాలు:

క్రీడాకారులకు, ముఖ్యంగా వ్యాయామం ముందు, తరువాత తక్షణ ప్రొటీన్, శక్తి అవసరాలను తీర్చడానికి ప్రొటీన్ బార్‌లు సహాయపడతాయి. ఇవి కండరాల పెరుగుదల, మరమ్మతుకు మద్దతు ఇస్తాయి. త్వరిత పోషకాహార అవసరాలకు ఇవి మంచి ఎంపిక కాగలవు. ప్రొటీన్ బార్‌లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి, సంతృప్తికరమైన అనుభూతిని అందించడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఫోర్టిఫైడ్ ప్రొటీన్ బార్‌లలో అదనపు ప్రయోజనాలు ఉంటాయి.

### నష్టాలు:

ప్రొటీన్ బార్‌లలో తరచుగా అధిక కొవ్వు, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు ఉంటాయి. ఇవి అధికంగా ప్రాసెస్ చేయబడినవి. ఇవి పూర్తిగా సమతుల్యమైన భోజనం కాదు, దీర్ఘకాలికంగా భోజన ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. అధిక ప్రొటీన్ తీసుకోవడం వల్ల కండరాలు ఎక్కువగా అభివృద్ధి చెందవు. బదులుగా, ఇది కాలేయం, మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించవచ్చు, నిర్జలీకరణ ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు వీటిని రికమెండ్ చేయరు.

# భైంసా ఏరియా ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స





**భైంసా:జూన్05:తెలంగాణ సేన న్యూస్:** తీవ్రమైన కడుపునొప్పితో అస్వస్థత చెందిన మహిళ ఒకరికి భైంసా ఏరియా ఆసుపత్రి వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. ముధోల్ మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన చిన్నమ్మ (58) అనే మహిళ తీవ్రమైన కడుపునొప్పి, శ్వాస తీసుకోవడం ఇబ్బంది తదితర అనారోగ్యపు సమస్యలతో ఆ స్వస్థత చెందింది. కుటుంబ సభ్యులు బాధిత మహిళను మూడు రోజుల క్రితం భైంసాలోని ఏరియా ఆసుపత్రికి వైద్య సే వల నిమిత్తం ఇన్ పేషెంట్ విభాగములో చేర్పించారు. సదరు మహిళకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారులు బృందం బాధిత మహిళ కడుపులో 6 కిలోల బరువున్న కణితిని గుర్తించారు. గురువారం ఏరియా ఆసుపత్రి వైద్యాధికారిణుల బృందం డా. ఆ పూర్వ రజనీకాంత్, డా. ప్రీతిల నేతృత్వంలో బాధిత మహిళకు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. రెండున్నర గంటలపాటు కొనసాగిన శస్త్ర చికిత్సలో బాధిత మహిళ కడుపులో గల 6 కిలోల కణితిని తొలగించారు. శస్త్ర చికిత్స విజయవంతంగా చేపట్టామని, బాధిత మహిళ త్వరలోనే కొలుకోని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అవుతుందని వైద్యాధికారిణుల బృందం వెల్లడించింది. అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్య బృందాన్ని ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా. కాశీనాథ్ అభినందించారు.

## ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేద సొంత ఇంటి కల

ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు.

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గుండేటి లక్ష్మి, (సరిత- శివ).



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 05 :** హుజురాబాద్ మండలం పెద్ద పాపాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేసిన గుండేటి లక్ష్మి, సరిత, శివ, లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్ కి, కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులకు ప్రొసీడింగ్ కాపీ ఇచ్చిన వారికి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంతో, మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు దశాబ్దకాలం తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే అందజే యడం జరిగింది అనిఅన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఈ హుజురాబాద్ నియోజకవర్గా నికి ఇవ్వలేదని ఏద్దెవాచేశారు. నేడు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని, ఇతర పార్టీల నాయకులు చేసేటువంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడతలో న్యాయం జరుగుతుందని తెలియజేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలాగే కార్యకర్తలకు ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, కరోబార్ రాజేందర్, శివ, ఇప్పకాయల రాణి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన సందర్భంగా ఎవరికి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు

తుర్కపల్లి మండలం తిరుమలపురం సభాస్థలి పరిసరాలను పర్యవేక్షించిన

రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 5:** రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం జిల్లా పర్యటన సందర్భంగా ఎవరికి ఇటువంటి ఇబ్బందులు కలగకుండా, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు,రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. గురువారం తుర్కపల్లి మండలం తిరుమలపురం లో ముఖ్యమంత్రి సభాస్థలి, హెలిపాడ్ ,బారికేడ్ ల ను పరిసరాలను పూర్తిగా పర్యవేక్షించారు. ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలను అధికారులకు సిబ్బందికి తగు సలహా సూచనలు జారీ చేశారు. సుమారు 1500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





**నిర్మల్/జూన్05/తెలంగాణ సేన న్యూస్:** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను . కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతోకలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో నిమగ్నమైన ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని, బాధ్యతల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రాధాన్యత గల ప్రాంతాల్లో డ్రెయిన్‌లు పూర్తిగా శుభ్రపరచాలని, నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాల్లో పాల్గొనే కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, పని ప్రమాణానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మలేరియా దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ స్ప్రే చేయాలనీ ఆదేశించారు.గ్రామ, వార్డు వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలు, హాస్టళ్లు, ఆంగన్‌వాడీ కేంద్రాల పునః ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు, బడి బాట కార్యక్రమం, చిన్న మరమ్మత్తులు, యూనిఫాం కుట్టింపు, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి అంశాలపై మండలాల వారీగా చర్చించారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కల నాటేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జడ్పీ సిఈఓ గోవింద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ రామారావు, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

అభివృద్ధి పనుల శంకుస్థాపనల కు ఏర్పాట్లు పూర్తి

కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేనా న్యూస్, జూన్ 5:** నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనకు రానున్నారని అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ హనుమంతరావు వివరించారు. గురువారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ప్రకటన విడుదల చేశారు. సభాస్థలి ప్రదేశంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్షించారు.పోలీస్ , రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఇ ఇ అర్ అండ్ బి , ఎస్సీ ఇరిగేషన్, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఈ ఈ పంచాయతీ రాజ్, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , హార్టికల్చర్ డిపిఆర్ఓ,సివిల్ సప్లై , ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పనులను పరిశీలించారు .ఇంకా మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ అక్షాంశ్ యాదవ్ మాట్లడుతూ కట్టుదిటమైన భద్రతా చర్యలతో పాటు , హెలిపాడ్, బారికేడ్లు వంటి మొత్తం పోలీసుల ఆదేములో ఉన్నాయని ,చిన్న చిన్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,డిఆర్డిఏ నాగిరెడ్డి,పోలీస్ అధికారులు ,సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బిగ్ అలర్ట్.. భారీగా పెరగనున్న ఉల్లిపాయ, టమాటా ధరలు! అక్కడ వర్షాలే కారణం..?



మహారాష్ట్రలోని భారీ వర్షాల వల్ల ఉల్లిపాయలు, టమాటాల పంటలు దెబ్బతిన్నాయి. దీనివల్ల సరఫరా తగ్గి, ధరలు పెరుగుతున్నాయి. జూన్ నెలలోనే టమాటా ధరలు రూ. 24 నుండి రూ. 30 కి పెరిగాయి. రాబోయే రెండు వారాల్లో రెట్టింపు కావచ్చునని అంచనా. ప్రస్తుతం కాస్త చౌకగా లభిస్తున్న ఉల్లిపాయ, టమాటాలు మరికొన్ని రోజుల్లో భారీగా ధర పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఉల్లిపాయ, టమోటా పంటలు దెబ్బతిన్నాయి. దీని కారణంగా టమాటాలు, ఉల్లిపాయల సరఫరా తగ్గింది. దీని ప్రభావం ధరలలో కనిపిస్తుంది. జూన్ లోనే టమోటా ధర రిటైల్‌లో రూ.24 నుండి రూ.30కి పెరిగింది. ఇది రాబోయే రెండు వారాల్లో రెట్టింపు అవుతుందని, నెలలో రూ.80 నుండి రూ.100కి చేరుకుంటుందని అంచనా. మరోవైపు, ఉల్లిపాయల ధరలు కూడా కిలోకు రూ.6 పెరిగాయి. రాబోయే ఒక నెలలో ఉల్లిపాయ ధర రూ.50కి చేరుకోవచ్చు. నిజానికి మే నెల రెండవ పక్షం రోజుల్లో మహారాష్ట్రలో ఉల్లిపాయ ధరలలో 20 శాతం పెరుగుదల కనిపించింది. దీని ప్రభావం దేశంలోని ఇతర మార్కెట్లలో లేదా దేశ రాజధాని ఢిల్లీలో కనిపిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఉల్లిపాయ, టమాటా రెండింటి పంట చాలా దారుణంగా ఉంది. భారీ వర్షాల ప్రభావం సరఫరాపై కూడా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో, ఉల్లిపాయ, టమాటా ధరలు మరింత పెరగవచ్చు. ఢిల్లీలో ఉల్లిపాయ, టమాటా ధరలు ఎంత పెరిగాయి. గత రెండు రోజుల్లో అంటే జూన్ 1, 2 తేదీలలో ఉల్లిపాయ, టమాటా ధరలు 40 నుండి 50 శాతం పెరిగాయి. మే 31న దేశ రాజధాని ఢిల్లీలో ఉల్లిపాయ రిటైల్ ధర కిలోకు రూ. 20 ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ. 30కి పెరిగింది. మరోవైపు, గత నెల చివరి రోజున టమాటా రిటైల్ ధర కిలోకు రూ.20గా ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ.35కి పెరిగింది.

## మీరు ఐటీఆర్ ఫైల్ చేస్తున్నారా? ఈ 10 తప్పులు అస్సలు చేయకండి!




ఈ సంవత్సరం ఆదాయపు పన్ను శాఖ ఐటీఆర్ ఫారమ్‌లో అనేక మార్పులు చేసింది. వివిధ రకాల ఐటీఆర్ ఫారమ్‌లు ఉన్నాయి. వాటి నుండి మీరు మీ ఫారమ్‌ను ఎంచుకోవాలి. వ్యాపారవేత్తలకు ప్రత్యేక ఫారమ్ ఉంది. ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు సరైన ఫారమ్‌ను పూరించడం ముఖ్యం.. ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. ఈసారి ఐటీఆర్ ఫారమ్‌లో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసింది. దీని కారణంగా ఐటీఆర్ ఫైలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. అందుకే ప్రభుత్వం ఐటీఆర్ దాఖలు చేయడానికి చివరి తేదీని జూలై 31 నుండి సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది (ఐటీఆర్ ఫైలింగ్ చివరి తేదీ). మీరు ఐటీఆర్ కూడా దాఖలు చేస్తుంటే లేదా అలా చేయాలని ప్లాన్ చేస్తుంటే, మీరు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఐటీఆర్ ఫైలింగ్‌లో ప్రజలు తరచుగా ఈ 10 తప్పులు చేస్తారు. దీని కారణంగా వారికి రీఫండ్ పొందడానికి బదులుగా నోటీసు వస్తుంది.

**మహిళలకు షాక్.. భారీగా పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..!**

**1. తప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని నింపడం**

ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు మీరు పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఇమెయిల్ ఐడి, మొబైల్ నంబర్‌తో సహా అన్ని వ్యక్తిగత వివరాలను జాగ్రత్తగా పూరించాలి. వీటిలో ఏదైనా తప్పు ఉంటే, ఐటీఆర్‌ను కూడా తిరస్కరించవచ్చు.

**2. తప్పు బ్యాంక్ ఖాతా వివరాలు**

మీరు రీఫండ్ క్లెయిమ్ చేయకపోయినా, మీ బ్యాంక్ ఖాతా సరైన వివరాలను అందించాలి. ఈ-ఫైలింగ్ చేస్తున్నప్పుడు మీరు మీ బ్యాంక్ పేరు, ఖాతా నంబర్, కోడ్ సరైన వివరాలను ధృవీకరించి పూరించాలి.

**3. అన్ని బ్యాంకు ఖాతాల వివరాలను ఇవ్వకపోవడం**

ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు తమ అన్ని బ్యాంకు ఖాతాల గురించి సమాచారం ఇవ్వని వారు చాలా మంది ఉన్నారు. ఇది చట్టవిరుద్ధమని చెబుతున్నారు నిపుణులు. పన్ను చెల్లింపుదారులు తమ అన్ని బ్యాంకు ఖాతాల గురించి సమాచారం ఇవ్వడం అవసరమని ఆదాయపు పన్ను శాఖ స్పష్టంగా పేర్కొంది.

**4. డేటాలో లోపం**

మీ 26% ఫారమ్‌లో ఇవ్వబడిన మీ ఆదాయంపై %ఱణూ% గణాంకాలను మీ %×ు=% ఫారమ్‌లో పూరించాలి. తరచుగా ప్రజలు దీనిపై శ్రద్ధ చూపరు. దీని కారణంగా వారు తరువాత సమస్యలను ఎదుర్కొంటారు.

**5. తక్కువ ఆదాయాన్ని ప్రకటించడం**

తక్కువ ఆదాయపు పన్ను చెల్లించడానికి ఉత్తమ మార్గం తక్కువ ఆదాయాన్ని ప్రకటించడమే అని చాలా మంది అనుకుంటారు. అటువంటి పరిస్థితిలో చాలా మంది తమ పూర్తి ఆదాయాన్ని చూపించరు. అలాగే దానిపై డబ్బు ఆదా చేయరు. ఉదాహరణకు, చాలా సార్లు ప్రజలు వడ్డీ లేదా మూలధన లాభాల నుండి సంపాదించిన ఆదాయాన్ని దాచడానికి ప్రయత్నిస్తారు. ఇది పన్ను ఎగవేత. ఇది చట్టవిరుద్ధం కాబట్టి అలాంటి తప్పు అస్సలు చేయకండి.

**6. తప్పు ఫారమ్ నింపడం**

ఈ సంవత్సరం ఆదాయపు పన్ను శాఖ ఐటీఆర్ ఫారమ్‌లో అనేక మార్పులు చేసింది. వివిధ రకాల ఐటీఆర్ ఫారమ్‌లు ఉన్నాయి. వాటి నుండి మీరు మీ ఫారమ్‌ను ఎంచుకోవాలి. వ్యాపారవేత్తలకు ప్రత్యేక ఫారమ్ ఉంది. ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు సరైన ఫారమ్‌ను పూరించడం ముఖ్యం.

**7. ఫారమ్‌ను సరిగ్గా చదవకపోవడం**

ప్రభుత్వం ఐటీఆర్ ఫారమ్‌లో చాలాసార్లు మార్పులు చేస్తుంది. ఈ సంవత్సరం కూడా చాలా మార్పులు చేశారు. ఇప్పుడు మీకు వాటి గురించి తెలియకపోతే, ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు మీరు ఖచ్చితంగా కొంత తప్పు చేస్తారు. అటువంటి పరిస్థితిలో ఫారమ్‌ను సరిగ్గా చదవకపోవడం లేదా దాని గురించి పూర్తి సమాచారం లేకపోవడం కూడా పొరపాటు.

**8. ఆదాయ గణనలో తప్పు**

మీ ఆదాయాన్ని సరిగ్గా లెక్కించడానికి, మీరు ఇ-ఫైలింగ్ సమయంలో ఫారమ్‌లోని అన్ని నిలువు వరుసలను జాగ్రత్తగా పూరించాలి. లేకపోతే మీ ఆదాయ గణన తప్పు కావచ్చు. మీ పన్ను తక్కువ లేదా ఎక్కువ కావచ్చు.

**9. చివరి తేదీ కోసం వేచి ఉండటం**

చాలా మంది డిసెంబర్ 31 వరకు ఆదాయపు పన్ను రిటర్న్ (%×ు=%) దాఖలు చేయడానికి వేచి ఉంటారు. ఇది రెండు రకాల నష్టాలకు కారణమవుతుందని గుర్తుంచుకోండి. మొదటిది మీరు చివరి క్షణంలో ఏదైనా తప్పు చేస్తే, దానిని సరిదిద్దడానికి అవకాశం ఉండదు. మరోవైపు మీ వాపసు రావాలంటే అది ఆలస్యం అవుతుంది. ప్రతి నెలా ఆదాయపు పన్ను శాఖ మీ వాపసుపై 0.5 శాతం సాధారణ వడ్డీని మాత్రమే ఇస్తుంది. ఇది %ఖీణ% రేటు కంటే కూడా తక్కువ. మీకు త్వరలో వాపసు లభిస్తే, మీరు ఆ డబ్బును ఎక్కడైన పెట్టుబడి పెట్టవచ్చు.

**10. రిటర్న్‌ను ఈ-ధృవీకరించడంలో ఆలస్యం**

రిటర్న్ దాఖలు చేసిన తర్వాత దాని ఇ-వెరిఫికేషన్ చాలా ముఖ్యం. మీ రిటర్న్ ధృవీకరించబడే వరకు రిటర్న్ ప్రక్రియ అసంపూర్ణంగా ఉంటుంది. మీరు ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేసిన వెంటనే ఇ-వెరిఫై చేయాలి.

## చిన్న చేపలను కాదు తిమింగలాలను పట్టుకోండి:

# మంత్రి నిర్మలాసీతారామన్



తాను రెండు కేసులను గమనించాను. మీరు వాటిని ముగింపునకు తీసుకెళ్లే వరకు నేను వేచి ఉన్నాను. ఈ ముగింపు అంటే మొదట, దోషులను శిక్షించాలి. రెండవది కేసు సూత్రధారిని కనుగొనాలి" అని సూచించారు. దానిపై తగిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను నిర్మూలించడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్న నిర్మలా సీతారామన్.., స్మగ్లింగ్ సిండికేట్‌ల సూత్రధారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తక్కువ స్థాయి స్మగ్లింగ్ కార్యకర్తలను పట్టుకోవడంతో సంతృప్తి చెందడానికి బదులుగా, నేరానికి మూలకారణాన్ని కనుగొని కేసును ముగింపునకు తీసుకురావాలని నిర్మలా సీతారామన్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులకు చెప్పారు. ఇక్కడ, అక్కడ కేసులను గుర్తించడం మాత్రమే కాదు, మొత్తం నెట్‌వర్క్‌ను ఛేదించడమే లక్ష్యం కావాలి. నేను ఈ విషయాన్ని చాలాసార్లు చెప్పాను. మీరు చిన్న చేపలను పట్టుకోవడంలో అర్థం లేదు. మన ఫిషింగ్ లైన్ పట్టలేని పెద్ద తిమింగలాలు ఉన్నాయి" అని డిఆర్‌ఐ కొత్త ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి అన్నారు. మనం మొత్తం స్మగ్లింగ్ గొలుసును ఒక విలువ గొలుసులాగా ట్రాక్ చేసి చర్య తీసుకోవాలి. ఇది అంత సులభం కాదు, కానీ మనం అంత లోతుగా వెళ్లాలి. కొన్ని స్మగ్లింగ్ కార్యకలాపాలను గుర్తించి ఆపడంలో మేము చాలా తెలివిగా వ్యవహరించాము. కానీ ఆ కేసులను సరిగ్గా అనుసరించడానికి మేము ఇబ్బంది పడుతున్నాము."

**ఐపీఎల్ సీజన్‌లో అంబానీ జియో హాట్‌స్టార్ ద్వారా ఎంత సంపాదించారు?**

మళ్లీ లక్షకు చేరువలో బంగారం ధర.. భారీగా పెరుగుతున్న పసిడి

లీక్ స్కామ్ గురించి మీకు తెలుసా? ఇవి తప్పకుండా తెలుసుకోండి

కస్టమర్లకు గుడ్‌న్యూస్..ఇక మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలు రద్దు!

తాను రెండు కేసులను గమనించాను. మీరు వాటిని ముగింపునకు తీసుకెళ్లే వరకు నేను వేచి ఉన్నాను. ఈ ముగింపు అంటే మొదట, దోషులను శిక్షించాలి. రెండవది కేసు సూత్రధారిని కనుగొనాలి" అని సూచించారు.

**మనం చట్టాన్ని గౌరవించాలి, పాటించాలి..**

“స్మగ్లింగ్ బయటపడినప్పుడు దాన్ని ఆపడం, దానిపై తగిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది భయంతో చట్టాన్ని పాటించడం కంటే చట్టాన్ని గౌరవించి దానిని అనుసరించడానికి ప్రజలను ప్రోత్సహిస్తుంది” అని నిర్మలా సీతారామన్ %ణ=×% అధికారులతో అన్నారు. ఒక చిన్న కేసును దర్యాప్తు చేస్తున్నప్పుడు పెద్ద కేసుగా దృష్టిలో ఉంచుకోండి. ఒక సంస్థ, ఒక వ్యక్తి, వారి ప్రవర్తన విధానాల గురించి అందుబాటులో ఉన్న అన్ని సమాచారాన్ని ఉపయోగించి దర్యాప్తు చేయండని అన్నారు.

# ఐపీఎల్ సీజన్‌లో అంబానీ జియో హాట్‌స్టార్ ద్వారా ఎంత సంపాదించారు?




వీబఎవంప్త్రూాఎమ్ఘఅఱ%: ప్రజలు మ్యాచ్ చూడటానికి జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను కొనుగోలు చేస్తారు. దీని వల్ల జియో హాట్‌స్టార్ సంపాదిస్తుంది. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ల ద్వారా ఆదాయం పెరగడం వల్ల ముఖేష్ అంబానీకి సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ల నుండి మాత్రమే కాకుండా మ్యాచ్ లైవ్ స్ట్రీమింగ్ సమయంలో.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 చివరి మ్యాచ్ జూన్ 3న నరేంద్ర మోడీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్ %-% రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగింది. ఐపిఎల్ 2025 బిసిసిఐ జేబులను నింపడమే కాకుండా జియో హాట్‌స్టార్ వంటి ప్రసారకర్తలను కూడా డబ్బుతో నింపుతుంది. ఈ సంవత్సరం 64.3 కోట్ల మంది ప్రేక్షకులు ఫైనల్ మ్యాచ్‌ను ఆస్వాదించారు. గత సంవత్సరం 60.2 కోట్ల మంది క్రికెట్ ప్రేమికులు జియో సినిమాలో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ చూశారు. అంటే ఈసారి గత సంవత్సరం రికార్డు కూడా బద్దలైంది. ఇప్పుడు జియో సినిమా, హాట్‌స్టార్ విలీనం తర్వాత ఈ సంవత్సరం కోట్లాది మంది జియో హాట్‌స్టార్‌లో పీబీకేఎస్, ఆర్‌సీబీ మధ్య జరిగిన మ్యాచ్‌ను ఆస్వాదించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %-% పంజాబ్ కింగ్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ క్రేజ్ ముఖేష్ అంబానీ జేబులను నింపింది. హాట్‌స్టార్, జియో సినిమా విలీనం తర్వాత ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ జియో హాట్‌స్టార్‌లో 63.16 శాతం వాటాను కలిగి ఉంది. ఇందులో 46.82 శాతం వయాకామ్ 18 ద్వారా, 16.34 శాతం ప్రత్యక్ష వాటా. ఫైనల్ మ్యాచ్ సమయంలో విపరీతమైన వీక్షకుల సంఖ్య కారణంగా కంపెనీ షేర్లు పెరగవచ్చు.

**ముఖేష్ అంబానీ ఎలా సంపాదిస్తాడు?**

ప్రజలు మ్యాచ్ చూడటానికి జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను కొనుగోలు చేస్తారు. దీని వల్ల జియో హాట్‌స్టార్ సంపాదిస్తుంది. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ల ద్వారా ఆదాయం పెరగడం వల్ల ముఖేష్ అంబానీకి సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ల నుండి మాత్రమే కాకుండా మ్యాచ్ లైవ్ స్ట్రీమింగ్ సమయంలో చూపించే ప్రకటనల నుండి కూడా చాలా డబ్బు వస్తుంది. 2025 ఐపీఎల్ సీజన్‌లో రిలయన్స్ జియోస్టార్ , డిస్నీ, రిలయన్స్ వయాకామ్18 సంయుక్త సంస్థ, టీవీ, డిజిటల్ ప్రసార హక్కులను కలిగి ఉంది. ఈ సీజన్‌లో జియోస్టార్ మొత్తం రూ. 6,000-7,000 కోట్ల మధ్య ప్రకటన ఆదాయాన్ని సాధించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది.

**ముఖేష్ అంబానీ 6000 కోట్లు సంపాదించారా?**

సాధారణంగా ఐపీఎల్ మ్యాచ్ సమయంలో 10 సెకన్ల ప్రకటనను చూపించడానికి 18 నుండి 19 లక్షలు వసూలు చేస్తారు. కానీ ఈ సంవత్సరం ఐపీఎల్ ప్రారంభానికి ముందు ఈసారి ఫీజులు 20 నుండి 30 శాతం పెరగవచ్చని మీడియా నివేదికలలో ప్రస్తావన వచ్చింది. ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రారంభానికి ముందు ఈ సంవత్సరం ముఖేష్ అంబానీ ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో ప్రకటనలను చూపించడం ద్వారా రూ. 6000 కోట్లకుపైగా సంపాదించవచ్చని చాలా చర్చ జరిగింది. మ్యాచ్ సమయంలో మీరు చూసే ప్రకటనలను చూపించడానికి బ్రాడ్‌కాస్టర్ (జియో హాట్‌స్టార్) కంపెనీల నుండి చాలా డబ్బు వసూలు చేస్తుంది. ఫైనల్ మ్యాచ్ తర్వాత, ఈ సంవత్సరం మ్యాచ్ సమయంలో ప్రజలకు ప్రకటనలను చూపించడం ద్వారా ముఖేష్ అంబానీ ఎంత డబ్బు సంపాదించారో సమాచారం బయటకు రావచ్చు, కానీ ప్రస్తుతం ఐపీఎల్‌లో ప్రకటనలను చూపించడం ద్వారా ముఖేష్ అంబానీ ఇప్పటివరకు ఎంత డబ్బు సంపాదించారో అధికారిక సమాచారం లేనప్పటికీ.. వేల కోట్లల్లో ఉంటుందని భావిస్తున్నారు. ప్రకటన ఆదాయం: జియోస్టార్ ఐపీఎల్ 2025 కోసం రూ. 4,500 కోట్ల ప్రకటన ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గత సంవత్సరం రూ. 3,900 కోట్లతో పోలిస్తే 15% పెరుగుదల. సబ్‌స్క్రిప్షన్ ఆదాయం: జియోసినిమా కొత్త %ఃు% సబ్‌స్క్రిప్షన్ ప్యాక్ ద్వారా 100 రోజుల్లో 150 లక్షల చెల్లింపు సభ్యులను చేరుకుంది.ప్రకటన ధరలు: 10 సెకన్ల ప్రకటనల ధరలు రూ. 18-19 లక్షలుగా ఉన్నాయి. ఇది గత సంవత్సరం రూ. 16.4 లక్షలతో పోలిస్తే 9-15% పెరుగుదల. ప్రేక్షకుల సంఖ్య: జియోసినిమా ఐపీఎల్ 2024లో 62 కోట్ల భారతీయులను చేరుకుంది. ఇది 38% పెరుగుదల. సంస్థల భాగస్వామ్యాలు: జియోస్టార్ 12 ప్రధాన స్పాన్సర్లతో ఒప్పందాలు కుదుర్చుకుంది. వాటిలో %ూదీ×%, కోకా-కోలా, ఫోన్‌పే, అమూల్, క్యాంపా, మై11సర్కిల్, జాక్వార్ వంటి సంస్థలు ఉన్నాయి. ఈ మొత్తం ఆదాయం, జట్టు స్పాన్సర్‌షిప్‌లు, ప్రత్యక్ష ప్రదర్శనలు, ఇతర వాణిజ్య ఒప్పందాలను కలిపి, ఐపీఎల్ 2025 మొత్తం వాణిజ్య ఆదాయం రూ. 6,000-7,000 కోట్ల మధ్య ఉండవచ్చని అంచనా.

## ఏథర్ రిజ్టా రికార్డు.. విడుదలైన ఏడాదికే లక్ష యూనిట్ల అమ్మకాలు

భారతదేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విప్లవానికి నాంది పలికిన ఏథర్ ఎనర్జీ, ఇప్పుడు మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. వారి సరికొత్త ఫ్యామిలీ స్కూటర్ ‘రిజ్టా’, మార్కెట్లోకి అడుగుపెట్టిన కేవలం ఒక్క సంవత్సరంలోనే లక్ష యూనిట్లకు పైగా రిటైల్ అమ్మకాలు నమోదు చేసి చరిత్ర సృష్టించింది. ఏప్రిల్ 2024లో విడుదలైనప్పటి నుంచి, రిజ్టా దేశవ్యాప్తంగా కుటుంబ వినియోగదార్లను ఆకట్టుకుంటూ ఏథర్ మార్కెట్ వాటాను అమాంతం పెంచింది. ఇదెలా సాధ్యమైంది? రిజ్టా ప్రత్యేకతలు ఏమిటి? తెలుసుకుందాం. భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారు ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ నుండి శుభవార్త. వారి ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా, మార్కెట్లోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే లక్ష యూనిట్ల రిటైల్ అమ్మకాల మైలురాయిని అధిగమించినట్లు ప్రకటించింది. ఏప్రిల్ 2024లో విడుదలైనప్పటి నుండి, దేశవ్యాప్తంగా కుటుంబ వినియోగదార్ల నుండి రిజ్టాకు విశేష ఆదరణ లభించింది. ఈ అద్భుత స్పందన ఏథర్ మార్కెట్ వాటా గణనీయంగా పెరగడానికి దోహదపడింది. ఈ విజయవంతమైన ప్రయాణం గురించి ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్నీత్ ఫోకెలా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. “రిజ్టాతో లక్ష యూనిట్ల మైలురాయిని చేరుకోవడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. భారతీయ కుటుంబాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన రిజ్టా, మా వ్యాపార పరిధిని విస్తరించడంలో, మరింత మంది కస్టమర్లతో అనుసంధానం కావడంలో కీలక భూమిక పోషించింది. ఇది కుటుంబ స్కూటర్‌కు అవసరమైన అన్ని అంశాలను కలిగి ఉంది: ఏథర్ ప్రత్యేకత అయిన గొప్ప డిజైన్‌తో కూడిన విశాలమైన, సౌకర్యవంతమైన సీటు, తగినంత స్టోరేజ్, మెరుగైన భద్రతా ఫీచర్లు, ఇంకా రోజువారీ ప్రయాణాలను సులభతరం చేసే విశ్వసనీయత. మార్కెట్లోకి వచ్చిన ఒక సంవత్సరంలోపే, రిజ్టా పలు రాష్ట్రాల్లో మా మార్కెట్ వాటాను గణనీయంగా పెంచింది. ఇది మా వినియోగదారుల వర్గాన్ని విస్తరింపజేసి, గతంలో మా ఉనికి తక్కువగా ఉన్న రాష్ట్రాలలో ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను వేగవంతం చేసింది” అని వివరించారు.

**రిజ్టా విజయానికి దోహదపడిన అంశాలు**

ఏథర్ నుండి వచ్చిన మొదటి కుటుంబ స్కూటర్ అయిన రిజ్టా, ఏథర్ ఉత్పత్తి శ్రేణిని విస్తరించింది. ఇది దేశంలోని అధిక శాతం వినియోగదార్ల విభాగానికి సేవ చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది. ఆర్థిక సంవత్సరం 2025 రెండవ త్రైమాసికంలో డెలివరీలు ప్రారంభమైన తర్వాత, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి కీలక రాష్ట్రాల్లో ఏథర్ మార్కెట్ వాటా గణనీయంగా పెరిగింది. విడుదలైన నాటి నుండి, చాలా మంది కొనుగోలుదార్ల మొదటి ఎంపికగా రిజ్టా నిలిచింది. ఏథర్ మొత్తం అమ్మకాల్లో దాదాపు 60% వాటాను ఇది దక్కించుకుంది. స్మార్ట్ టెక్నాలజీ, సౌకర్యంతో కూడిన రోజువారీ వినియోగాన్ని సమతుల్యం చేసే అత్యాధునిక ఫీచర్ల ద్వారా ఇది వాహనదార్ల మనసు గెలుచుకుంది. అంతేకాకుండా, వాహన్ డేటా ప్రకారం, రిజ్టా, ఏథర్ 450 సిరీస్‌లు కలిసి ఏథర్‌ను దక్షిణ భారతదేశంలో చ1 బ్రాండ్‌గా నిలపడానికి సహాయపడ్డాయి.

**భద్రత, సౌకర్యవంతమైన ఫీచర్లు**



రైడింగ్ సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, రిజ్టా అనేక భద్రత, కనెక్ట్ చేసిన ఫీచర్లను అందిస్తుంది. వీటిలో 56 లీటర్ల అండర్-సీట్ స్టోరేజ్, విశాలమైన, సౌకర్యవంతమైన సీటు, ఇంకా అనుకూలమైన ఫ్లోర్‌బోర్డ్ ఉన్నాయి. స్కిడ్‌కంట్రోల్ అనే ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్ ఇది కంకర, ఇసుక, నీరు లేదా నూనె వంటి తక్కువ ఘర్షణ ఉన్న ఉపరితలాలపై టైర్ పట్టు కోల్పోకుండా మోటర్ టార్క్‌ను నియంత్రిస్తుంది రిజ్టాలో కొత్తగా ప్రవేశపెట్టారు. ఇతర భద్రతా లక్షణాలలో టో థెఫ్ట్ అలర్ట్ ఉన్నాయి. ఇది స్కూటర్ కదలికలను యజమానికి తెలియజేస్తుంది. మీరు అకస్మాత్తుగా ఆగినప్పుడు వెనుక ఉన్న వాహనానికి హెచ్చరించడానికి టెయిల్ లైట్‌ను వేగంగా వెలిగించే ఎమర్జెన్సీ స్టాప్ సిస్టమ్ కూడా రిజ్టాకు ఉంది. అదనంగా, ఏథర్‌స్టాక్ 6 లో భాగమైన సాఫ్ట్‌వేర్ ఆధారిత ‘లైవ్ లొకేషన్ షేరింగ్’ ఫీచర్ ద్వారా రైడర్‌లు కేవలం కొన్ని క్లిక్‌లలోనే తమ స్థానాన్ని ముందుగా ఎంచుకున్న కాంటాక్ట్‌లతో పంచుకోవచ్చు. ఇది అత్యవసర పరిస్థితుల్లో భద్రతను పెంచుతుంది. సులభమైన నావిగేషన్ కోసం డాష్‌బోర్డ్ పై గూగుల్ మ్యాప్స్ కూడా ప్రదర్శితమవుతాయి.

# ఇంట్రెస్టింగ్ గా 'కేరళ క్రైమ్ ఫైల్స్ -2' ట్రైలర్!




ఓటీటీ వేదిక ఆశ్చర్యపోయే కంటెంట్ తో అలరిస్తునంది. వెబ్ సిరీస్ లు...డాక్యుమెంటరీలతో హాలీవుడ్ సినిమాల్ని మించి తీస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్లు, సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ లకు మంచి ఆదరణ దక్కుతుంది.

దీంతో ఈ తరహా కంటెంట్ కి నవతంరం మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. గత ఏడాది డిస్నీ హాట్ స్టార్ వేదికగా రిలీజ్ అయిన కేరళ క్రైమ్ ఫైల్స్ థ్రిల్లర్ ప్రియుల్ని ఓరేంజ్ లో అలరించింది. అహ్మద్ కబీర్ దర్శకత్వంలో రూపొందిన సిరీస్ ఆద్యంతం సరికొత్త అనుభూతిని పంచింది. అజు వర్గీస్, లాల్ , జిన్ షాన్, నివాస్ వాలిక్కును లాంటి నటులతో తమదైన నటనతో థ్రిల్లర్ ప్రియుల్ని అలరించారు. తాజాగా ఇప్పుడా సిరీస్ కు కొనసాగింపు గా - కేరళ క్రైమ్ ఫైల్స్ : ది సెర్చ్ ఫర్ సీపీవో అంబిలి రాజు 2 - సిద్దమైంది. ఈసారి మరో సరికొత్త క్రైమ్ కథాంశంతో రూపొందింది.

తాజాగా ఈ సిరీస్ ట్రైలర్ జియో హాట్ స్టార్ లో రిలీజ్ అయింది. తిరువనతపురం జిల్లాలో ఐదుగురు ఎస్ హెచ్ వోలు వేర్వేరు స్టేషన్లలో 12 మంది సివిల్ పోలీసులు ఈరోజు సస్పెండ్ అయ్యారంటూ ఆసక్తికరంగా ట్రైలర్ మొదలవుతుంది. ఆ పోలీసులు ఎందుకు సస్పెండ్ అయ్యారు? వారంతా ఎవరిని వెతుకు తున్నారు? చివరికి వారు దొరికారా? లేదా? అన్నది కథగా తెలుస్తుంది. ప్రపంచం అంతే సర్. క్రిమినల్స్ మంచిగా ఉండాలని మనం అనుకోకూడదు? అంటూ సంస్పెడ్ అయిన పోలీస్ చెప్పే డైలాగ్ ట్రైలర్ చివర్లో ఆకట్టుకుంటుంది.

మంచికి...చెడుకి జరుగుతోన్న సారాశంగా ట్రైలర్ హైలైట్ అవుతుంది. బీజీఎమ్ ఆసక్తికరంగా ఉంది. కొత్త సిరీస్ లో అదనంగా చాలా కొత్త పాత్రలు కనిపిస్తున్నాయి.

వాటిని ముడిపెట్టిన తీరు రక్తి కట్టిస్తుంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'రాజాసాబ్' టీజర్ డేట్ ఫిక్సయ్యిందా



ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'రాజాసాబ్' అప్ డేట్ విషయంలో ఎదురు చూసి చూసి అభిమానులు కూడా నీరసించిపోయారు. ఏప్రిల్ లో రిలీజ్ అవుతుందన్న చిత్రం రిలీజ్ కాకపో వడంతో? ఆ సినిమా గురించి మళ్లీ పెద్దగా డిస్కషన్ కూడా జరగలేదు. రిలీజ్ అయినప్పుడే చూసుకుందాం అన్న ధోరణిలో అభిమానులంతా సైలెంట్ అయిపోయారు. చివరికి సన్నివేశం రాజుగారు అన్నట్లు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ అయినప్పుడే అవుతుందులే అన్నట్లు మారిపోయింది. అప్పటి నుంచి సినిమా గురించి సోషల్ మీడియాలో కథనాలకు ఫుల్ స్టాప్ పడింది. చివరికి ఈ చిత్రం ఈ ఏడాది కూడా రిలీజ్ కాదని వచ్చే ఏడాదే రిలీజ్ అంటూ కొత్త కథనాలు మొదలయ్యాయి. తాజాగా 'రాజాసాబ్' అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ఈ సినిమా టీజర్ జూన్ 6న రిలీజ్ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో టీజర్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి అభిమానుల్లో మొదలవ్వడం ఖాయం.

మరి ఈ టీజర్ మారుతి ఎలా సిద్ధం చేస్తున్నాడు? అన్నది చూడాలి. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే ప్రభాస్ లుక్...కొన్ని గ్లింప్స్ రిలీజ్ అయ్యాయి. వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. మారుతి కంటెంట్ పై వాటితోనే బజ్ తీసుకొచ్చాడు. కానీ సినిమా డిలే అయ్యే సరికి ఆ బజ్ కూడా తగ్గిపోతుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయిందా? లేదా? అన్నది కూడా సరైన క్లారిటీ లేదు. మేకర్స్ దీనిపై కూడా ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

రిలీజ్ కు కారణం పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యమంటూ మరో కారణం కూడా తెరపైకి వస్తుంది. దీంతో ఏది నిజమో? ఏది అబద్దమో అర్దం కానీ సన్నివేశం ఏర్ప డుతుం ది. మరి టీజర్ రిలీజ్ తో నైనా సినిమాకి సంబంధించి పూర్తి అప్డేట్ ఇస్తారా? అన్నది చూడాలి.

# జాకీచాన్-శింబు కాంబినేషన్ ఊహించారా?





ఇటీవలే ముంబై వచ్చిన జాకీ చాన్ బాలీవుడ్ లో పూర్తిస్థాయిలో ఓ సినిమా చేయాలని ఉందని ఓపెన్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఛాన్స్ బాలీవుడ్ లో రాలేదు కానీ మాలీవుడ్ లో మాత్రం వచ్చినట్లు కనిపిస్తుంది. జాకీ చాన్ - శింబు హీరోలుగా మాలీవుడ్ లో ఓ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది.

దీనికి జ్యూడ్ అంథోనీ జోసెఫ్ దర్వకత్వం వహిస్తున్నాడు. ఇందులో ఓ కీలక పాత్రలో కంప్లీట్ స్టార్ మోహన్ లాల్ పోషిస్తున్నట్లు సమాచారం. ఆ సంగతి పక్కన బెడితే అనూహ్యంగా ఈ కాంబినేషన్ తెరపైకి రావడం నెట్టింట సంచలనంగా మారింది. భారతీయ చిత్రాల్లో నటించాలని ఉందని జాకీచాన్ చాలా సందర్భాల్లో ఇండియా వచ్చినప్పుడు చెప్పారు. కానీ సీరియస్ గా ఆయన ముంబైలో ఉండి ప్రయత్నాలు చేసింది లేదు. అయితే కొన్ని ఒకటి రెండు చిత్రాల కోసం జాకీచాన్ బాలీవుడ్ నిర్మాణ సంస్థల భాగస్వామ్యంలో చేసారు. కానీ అవి పెద్దగా ఆడలేదు.

ఆ తర్వాత ఆయన భారతీయ చిత్రాలపై దృష్టి పెట్టలేదు. తాజాగా కరాటే కిడ్ లెజెండ్స్ ప్రచారంలో భాగంగా హిందీ సినిమా ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళం, ఇంగ్లీష్ లో రిలీజ్ అవుతుంది. జాకీచాన్ అంటే భారత్ లో అన్ని భాషలకు సుపరిచితుడే.

విదేశీ నటుడైనా? గ్రామాల్లోనూ జాకీ చాన్ అంటే ప్రత్యేకమైన గుర్తింపు. అలాంటి నటుడితో శింబు కలవడం అన్నది ఆసక్తికరం. శింబు కెరీర్ విషయంలో సరైన అవకాశాలు ఇప్ప డిప్పుడే అందుకుంటున్నాడు. థగ్ లైఫ్ లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా తర్వాత శింబు ఇమేజ్ రెట్టింపు అవుతుంది అనే అంచనాలున్నాయి. ఇంతలోనే జాకీఛాన్ తో సినిమా శింబు సినిమా అనే ప్రచారం పీక్స్ కు చేరుతుంది.

# సినిమా చిత్రం

## హీరోలందరి టార్గెట్ 'జూన్'..ఎవరి దమ్మెంత?

సినిమా రిలీజ్ ల విషయంలో సన్నివేశం ఎలా ఉంటుందంటే? అయితే అతి వృష్టి లేకపోతే అనావృష్టి అన్నట్లే కనిపిస్తుంది. రిలీజ్ అయితే అన్ని సినిమాలు ఒకే సారి రిలీజ్ అవుతాయి. లేదంటే రిలీజ్ లు లేక థియేటర్లన్నీ వెలవెలబోతుంటాయి. ఇప్పటివరకూ థియేటర్ వెళ్లి చూద్దామంటే ఒక్క సరైన సినిమా కూడా కనిపించలేదు. రిలీజ్ లు అన్ని కూడా జూన్ లోనే ఉన్నాయి. సినిమా సినిమా కి వారం గ్యాప్ ఉన్నా? నెలంతా సినిమాలు ఉండటం అన్నది చాలా వరకూ నష్టంగానే ఉంటుంది. రిలీజ్ అనంతరం పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే జనాలంతా కుదిరిన రోజు సినిమా కు వెళ్లే అవకాశం ఉంటుంది. అదే అన్ని సినిమాలు హిట్ టాక్ తెచ్చుకుంటే? ఆ తర్వాత థియేటర్లు సర్దుబాటు కాక ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తలెత్తుంటాయి. హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాలకు కలెక్షన్లు తక్కువగా ఉంటున్నాయి అంటే కారణం పోటీ ఉండటం...థియేటర్లు సవ్యంగా సర్దుబాటు కాకపోవడంతోనే అన్నది తెలిసిందే. తాజాగా రేపు భైరవం, షష్టిపూర్తి సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. .

మహేష్ 'ఖలేజా' కూడా రీరిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు టికెట్లు బాగానే బుక్ అవుతున్నాయి. 'థగ్ లైఫ్' జూన్ 5న భారీ అంచనా ల మధ్య రిలీజ్ అవుతుంది. వారం రోజుల్లోనే 12న 'హరిహరవీరమల్లు' రిలీజ్ అవుతుంది.ఇది రిలీజ్ అయిందంటే 'థగ్ లైఫ్' కి థియేటర్లు తగ్గిపోతాయి.s ఆ ప్రభావం 'భైరవం' పై కూడా పడుతుంది. ఈ రెండు సినిమాలకు పాజిటివ్ టాక్ వచ్చినా వీరమల్లు కారణంగా కొన్ని మేజర్ థియేటర్లు కోల్పోవల్సి వస్తుంది.

అటుపై మరో వారంలో జూన్ 20న 'కుభేర' రిలీజ్ అవుతుంది. అప్పుడు పరిస్థితి మరింత జఠిలంగా మారుతుంది. ఈసినిమా కూడా భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. అప్పుడు వీరమల్లు కూడా లైన్ క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఆపైవారం అంటే జూన్ 27న మంచు విష్ణు 'కన్నప్ప' పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. ఇలా జూన్ లో వరుసగా రిలీజ్ లు ఉండటంతో? థియేటర్ల సర్దుబాటు ఎలా జరుగుతంది? అన్నది ఆసక్తికరంగా మారింది.



## రెండు క్లైమాక్సులు కన్ఫ్యూజ్ చేయవా?



ఇటీవలే - హౌస్ ఫుల్ - ఫ్రాంచైజీ నుంచి కొత్త సినిమా ట్రైలర్ విడుదలై బంపర్ హిట్టయింది. ఈ ట్రైలర్ సినిమాపై ఉత్కంఠను పెంచింది. ఒక గంటలోపు ఇది 9 లక్షల వీక్షణలను పొందింది. ఇది 163 నిమిషాల రన్‌టైమ్‌తో హౌస్‌ఫుల్ ఫ్రాంచైజీలో సుదీర్ఘ నిడివి ఉన్న చిత్రమని తెలుస్తోంది.

జూన్ 6న సినిమా రిలీజ్ కానుండగా, ఈ సస్పెన్స్ మిస్టరీ, కామెడీ డ్రామా సినిమాకి రెండు క్లైమాక్సులు ఉంటాయని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులో చివరి వరకూ హంతకుడు ఎవరు? అనేది ఎవరికీ తెలీదట. ఇలాంటి సస్పెన్స్ ఇంతకుమునుపు ఎన్నడూ ప్రేక్షకులు అనుభవించి ఉండరు అని చెబుతున్నారు. ఇందులో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్ ,అభిషేక్ బచ్చన్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాని హౌస్‌ఫుల్ 5 , హౌస్‌ఫుల్ 5... అనే రెండు పేర్లతో రిలీజ్ చేస్తారట. ఈ చిత్రానికి రెండు క్లైమాక్సులు ఉన్న విషయాన్ని సాజిద్ నడియాడ్ వాలా స్వయంగా రివీల్ చేయడం ఆసక్తిని పెంచింది. ఒక రకంగా రెండు క్లైమాక్సులు అనే కాన్సెప్ట్ నిజంగా ఆశ్చర్యం కలిగించేది. మిస్టరీ థ్రిల్లర్ హాలీవుడ్ రేంజులో ప్రేక్షకుల్ని కుర్చీ అంచుకు కట్టిపడేస్తుందని చెబుతున్నారు. అయితే రెండు క్లైమాక్సులు దేనికి? అంటే...

కచ్చితంగా దక్షిణాది ప్రేక్షకుల్ని దృష్టిలో ఉంచుకుని క్లైమాక్స్ కి రెండో ఆప్షన్ ఇచ్చారా? అన్న చర్చా సాగుతోంది. ప్రేక్షకుల అభిరుచి మేరకే మేకర్స్ తెలివిగా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. మరో ఐదారు రోజులు ఆగితే దీనిపై థియేటర్లలోనే ఆడియెన్ కి క్లారిటీ వచ్చేస్తుంది. వెయిట్ అండ్ సీ..

## అందాల రష్మిక.. చీర ఎవరిచ్చారు? పిక్స్ ఎవరు తీశారు?



హీరోయిన్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తున్న విషయం తెలిసిందే. రకరకాల ఔట్ ఫిట్స్ లో ఫోటోలు దిగి సందడి చేస్తుంటారు. అటు ట్రెడిషనల్.. ఇటు మోడ్రన్ గా అలరిస్తుంటారు. రీసెంట్ గా ఆనంద్ దేవరకొండ సినిమా లాంచ్ ఈవెంట్ కు పసుపు, ఎరుపు, ఆరెంజ్ కలర్స్ ఉన్న చీరలో అటెండ్ అయ్యారు. ఆ తర్వాత అదే చీరతో దిగిన పిక్స్ ను షేర్ చేశారు రష్మిక. రకరకాల పోజులు ఇచ్చారు. అదే సమయంలో ఆమె ఇచ్చిన క్యాప్షన్ హాట్ టాపిక్ గా మారింది. "ఈ పిక్స్ లో నాకు ఇచ్చినవి, విలువైనవి అన్నీ ఉన్నాయి. ఇష్టమైన 3 రంగుల చీర, అది ఇచ్చిన స్పెషల్ లేడీ, ఫోటో తీసిన వ్యక్తి, ఇష్టమైన ప్లేస్ అన్నీ ఉన్నాయి" అని క్యాప్షన్ ఇచ్చారు. దీంతో ఇంకేముంది.. రష్మిక పిక్స్ తో మరోసారి ఆమె లవ్ మ్యాటర్ పై చర్చ ఊపందుకుంది. ఎందుకంటే విజయ్ దేవరకొండతో ఆమె ప్రేమలో ఉన్నారని ఎప్పటి





నుంచో ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటి వరకు ఇద్దరిలో ఎవరూ దానికి అంగీకరించలేదు. ఫ్రెండ్స్ అనే చెబుతుంటారు. అయినా అంతా లవర్స్ అని ఫిక్సయ్యారు. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. అదే సమయంలో రీసెంట్ గా రష్మిక.. సోఫాపై కూర్చుని పిక్స్ దిగారు. అదే ప్లేస్ లో ఇప్పటికే విజయ్, రష్మిక, దర్శకుడు పరశురామ్ దిగిన పాత పిక్ వైరల్ గా మారింది. దీంతో రష్మిక.. విజయ్ ఇంట్లోనే పిక్స్ తీసుకున్నారని క్లియర్ గా తెలుస్తోంది. అంతే కాదు ఆయనే తీసి ఉంటారని నెటిజన్లు చెబుతున్నారు. ఆ చీర కూడా విజయ్ మదర్ ఇచ్చి ఉంటారని అనుమాన పడుతున్నారు. వారిద్దరూ ప్రేమలో ఉండటం నిజమేనని అంటున్నారు. ఇంకెప్పుడూ చెబుతారని క్వశ్చన్ చేస్తున్నారు. ఇప్పటికే లేటైంది.. చెప్పండి అని అడుగుతున్నారు. మొత్తానికి రష్మిక పోస్ట్ చేసిన పిక్స్ అండ్ క్యాప్షన్ మరోసారి లవ్ కహానీ కోసం మాట్లాడేలా చేశాయని చెప్పాలి. కాగా, విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న.. ఫస్ట్ టైమ్ గీతా గోవిందం మూవీలో నటించారు. అప్పట్లో ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. వారిద్దరి మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయింది. ఆ తర్వాత డియర్ కామ్రేడ్ మూవీ కోసం మరోసారి జతకట్టారు. అలా వారి కాంబినేషన్ కు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. వారంతా రీల్ కపుల్.. రియల్ కపుల్ గా మారాలని కోరుకుంటున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332